— చలి కొరకై స్టాకు ఇప్పుడే వచ్చింది —
పుల్ స్వెట్టర్స్ * ఫ్లవర్స్
బ్లాంకెట్స్
రంగురంగుల డిజైన్లలో, షేడ్‌లలోను
పురుషులకు, స్త్రీలకు, పిల్లలకు సరిపోయే రకాలను
బుల్‌చంద్ అండ్ కో
"సిల్కు పాలెస్", ఆబిడ్‌రోడ్
(Khan & Sons) ఫోన్: 4233

Regd. No. H-634

6 పేజీలు: 7 నయా పైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad

By APPOINTMENT TO HIS EXCELLENCY
The Governor of Andhra
జి. పుల్లారెడ్డి
నేతి మిఠాయి వ్యాపారం
ఆబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్,
హైదరాబాద్-(ఆం. ప్ర)
హె. ఆ : కర్నూలు
దయచేసి ఎల్లప్పుడూ మా మిఠాయిలనే వాడండి
(Siraj) Phone No: 5506

వీలైనంత తక్కువగా భూవసతికి గరిష్ఠ పరిమితి నిర్ణయం

వచ్చే మార్చిలోగా శాసనాలు తయారు కావాలని ఎ.ఐ.సి.సి. సచివాలయం సలహా

మందకొడితనం తగదని రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 25

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నిర్దేశించబడిన ప్రకారం భూవసతికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించటంతో సహా మొత్తం భూ సంస్కరణల కార్యక్రమాన్ని పూర్తిగా అమలుపరచటానికి అవసరమైన శాసనాలను 1959 మార్చిలోగా పూర్తి చేయాలని ఎ.ఐ.సి.సి. కార్యాలయం సభ్యులకు అంద జేసిన ఒక నివేదికలో స్పష్టం చేసినది.

భూసంస్కరణల శాసనాలను వచ్చే మార్చిలోగా అమలు పరుస్తే ప్రస్తుతం ఏర్పడి ఉన్నట్టి అనిశ్చిత పరిస్థితి తొలగిపోగలదని నివేదికలో పేర్కొన్నారు.

భూములులేని వ్యవసాయ కార్మికులస్థితి గతులను వృద్ధిచేయటానికి పెద్దంత ఏమీ కృషి జరగలేదని నివేదికలో పేర్కొన్నారు. భూ సమస్య పరిష్కారం విషయమై ద్వితీయ ప్రణాళికలో నిర్దేశించబడిన విధానం మంచిదే అయినప్పటికీ, భూకమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించటం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చాలా మందకొడిగా వ్యవహరిస్తున్నవని, తటపటాయింపు ఎక్కువగా ఉన్నదని, ఈ కారణంగా భూమిలేని వారికి పంచటానికి మిగిలే భూమి చాలా స్వల్పంగా ఉన్నదని నివేదికలో పేర్కొన్నారు. భూవసతికి నిర్ణయించే గరిష్ఠ పరిమితి తక్కువగా ఉన్నట్లయితే పంపకానికి గాను తగినంత మిగులు భూమిని సంపాదించటం సాధ్యంకాగలదని నివేదికలో సూచించారు. గరిష్ఠ పరిమితి హెచ్చుగా ఉండరాదని నివేదికలో స్పష్టం చేశారు.

న్యూగినీ సమస్య చర్చలకై ఇండోనీషియా విదేశాంగ మంత్రికి ఆస్ట్రేలియా ఆహ్వానం

మెల్బోర్న్- ఆస్ట్రేలియా అక్టోబర్ 25

డచ్ న్యూగినీ సమస్యపై చర్చలు జరపటానికిగాను ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియోను ఆహ్వానించదని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి శ్రీ రిచర్డ్సు వేసే వేడిక్కడ వెల్లడించారు (డచ్ అధికారంలో ఉన్న న్యూగినీ పశ్చిమ భాగంపై తనకు హక్కుగలదని ఇండోనీషియా వాదన, డచ్-ఇండోనీషియా వివాదంలో, మూర్పు భాగంపై ధర్మకర్తృత్వం వహిస్తున్న ఆస్ట్రేలియా డచ్ పక్షాన్ని సమర్థించినది)

నవంబర్ 22వ తేదీన ఆస్ట్రేలియాలో ఎన్నికలు జరిగిన తరువాత శ్రీ సుబాంద్రియో ఇక్కడకు రాగలడని తెలుస్తున్నది.

ఉత్తర సుమత్రాలో అల్లర్లు

టోకియో, అక్టోబర్ 25

ఉత్తర సుమత్రాలోని సిబోల్గాలో "అల్లర్లు చెలరేగినాయనీ" ఆ ప్రాంతానికి సంబంధించిన కేబులును తీసుకోవద్దనీ ఇండోనీషియా ప్రభుత్వ ప్రకటన వెలువడినట్టుగా జపాన్ తంతి, తపాలా కంపెనీయీ రోజున వెల్లడి చేసింది

గత ఫిబ్రవరి మాసంలో సుకర్నో ప్రభుత్వంమీద కొందరు యువక సేనానాయకులు తిరుగుబాటు చేసినప్పుడు కూడా యిదేవిధమైన ప్రకటనను ఇండోనీషియా ప్రభుత్వం చేసినట్టుకూడా యీ కంపెనీ అధికారులు తెలపుతున్నారు.

ట్రివేండ్రం జిల్లాలో తేయాకు తోటల కార్మికుల సమ్మె

ఎర్నాకులం, అక్టోబర్ 25

ట్రివేండ్రం జిల్లాలోని తొడుపురువు ట్టుపురువు తాలూకాల తేయాకు తోటల కార్మికులు నేడు సమ్మె చేశారు.

మొత్తం 26 తోటలలో ఎరు తోటల కార్మికులు పూర్తిగా సమ్మెచేశారు మరికొన్ని 20 తోటలలో కొంత మంది కార్మికులు సమ్మెలో పాల్గొనలేదని పోలీసు సూపరింటెండెంట్ తెలియజేశారు. సమ్మెచేసిన కార్మికుల సంఖ్య సరిగ్గా తెలియలేదు ఐ.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.టి.యు.సి., హెచ్.ఎమ్.ఎస్ లు యు.టి.యు.సి కార్మికులు గైర్హాజరు నిర్ణయ ఫలితంగా సమ్మె సాగుతున్నది గత సంవత్సరం బోనస్, ప్రావిడెంట్ ఫండ్, సెలవుల విషయమై కార్మికులు కోరుతున్న సౌకర్యాలను యజమానులు నిరాకరిస్తున్నందుకు ఈ సమ్మె నిర్వహించబడుతున్నది.

సమ్మె సాగుతున్న అన్ని ఎస్టేట్లలో మా పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదనీ, అవాంఛనీయ సంఘటనలు జరగలేదనీ పోలీసు వర్గాలవల్ల తెలుస్తున్నది. అన్ని తోటల వద్ద గట్టిపోలీసు బందోబస్తు చేయబడినది.

లండన్, అక్టోబర్ 25

పోలిష్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ గోములాకా నాయకత్వాన పోలిష్ ప్రభుత్వం, పోలిష్ కమ్యూనిస్టు పార్టీల తరపున వెళ్ళిన ఒక సుహృద్భావ ప్రతినిధి వర్గం నేడు మాస్కో చేరుకొన్నది.

అంబర్‌పేట (హైదరాబాద్) లో ప్రధాని నెహ్రూ నిన్న ఉదయం పాలిటెక్నిక్ భవనానికి శంకు స్థాపన చేసినప్పటి దృశ్యం

వ్యక్తిగత ఆదాయాల హెచ్చు తగ్గుల తొలగింపు

తృతీయ ప్రణాళిక లక్ష్యాల గురించి సూచనలు

హైదరాబాద్, అక్టోబర్ 25

హెచ్చు ఉత్పత్తి సాధ చాలన్నా, హెచ్చుగా ఉద్యోగావకాశాలను కల్పించాలన్నా జాతీయ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ పారిశ్రామిక పునాది ఏర్పడటం అవసరమని తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలకు సంబంధించిన ఒక నివేదికలో ఏ.ఐ.సి.సి. కార్యాలయం పేర్కొన్నది.

భారీపెట్టుబడి ప్రాథమిక పరిశ్రమలను అభివృద్ధి చేయటం అవసరమే అయినప్పటికీ, వాటితోపాటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను, లఘు పరిశ్రమలను, కుటీర్కుపాపులను కూడా అభివృద్ధిచేయాలని ఎ.ఐ.సి.సి కార్యాలయం పేర్కొన్నదని నివేదిక ప్రతులను ఎ.ఐ.సి.సి. సభ్యులకు పంపి పెట్టారు. ఈ నివేదికను ధారం చేసుకొనే నేటి ఎ.ఐ.సి.సి హస్వ సమావేశంలో చర్చలు జరిగినవి,

పట్టణ ప్రాంతాలలో వ్యక్తిగత ఆదాయాలలో గల వ్యత్యాసాలను తొలగించటం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఆదాయాలలో అంతరాలను తొలగించటం తృతీయ ప్రణాళిక లక్ష్యాలలో ఒకటిగా ఉండాలని నివేదికలో సూచించారు.

ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పన్నుల పరిశ్రమికోత్పత్తి విధానాన్ని మార్చాలి. సహకార పద్ధతిలో విశేషీకరణ విధానాన్ని ప్రవేశ పెట్టాలి. భారీ పరిశ్రమల్లో మేనేజింగ్ ఏజెన్సీ వ్యవస్థ రద్దుచేయాలి ఇంతేగాక, పారిశ్రామిక రంగంలో, ప్రవేశించి వాడ ఉపయోగపడు పరిశ్రమలలో పారిశ్రామిక సహకార సంఘాలను నెలకొల్పాలి పెద్ద పరిశ్రమలను సైతం సహకార పద్ధతి పైనిర్వహించవచ్చునని, కార్మికులు సహ భాగస్వాములు, వాటాదారులు కావచ్చునని నివేదికలో సూచించారు. బోనసు, తదితర ద్రవ్య సహాయాన్ని పేర్ల రూపంలో ఇచ్చినట్లయితే, కార్మికుల జీతాల నిష్పత్తి క్రమేణా హెచ్చుగా పెరగగలదని నివేదికలో పేర్కొన్నారు. పట్టణ ఆదాయాలపై విధిస్తున్న పన్నులు - ఆదాయపన్ను, వ్యయంపన్ను ఇత్యాదివి-సక్రమ పద్ధతిలోనే విధించబడుతున్నాయని, వాటి వల్ల క్రమంగా పన్ని ప్రాంతాలలో ఆదాయాలలో హెచ్చుతగ్గులు తొలగిపోగలవని కూడా నివేదికలో పేర్కొన్నారు,

ఆహారం విషయంలో స్వయం సమృద్ధతను సాధించటం పట్టుకే గాక ప్రజలంతా ఆహారాన్ని విశేషంగా ఎ[illegible] చేయటానికి వీలుగా పదేళ్ళ [illegible] తీసుకోవలసి [illegible] తలు పెంచాలని నివేదికలో సూచించిన మరొక అంశం.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలను వృద్ధి చేయటం విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించవలసి అవసరమని కూడా నివేదికలో పేర్కొన్నారు. అదనపు ఉద్యోగావకాశాలను కల్పించటం విషయంలో స్థానీయ ప్రణాళిక చాలా నిరుత్సాహకరంగా ఉన్నదని నివేదికలో వారు

నివేదికలో ఇంకా ఇలా ఉన్నది: పరిపాలనలో అవినీతిని తొలగించి సామర్థ్యాన్ని పెంపొందించవలసిఅవసరాన్ని గూర్చి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నొక్కి వక్కాణించటం జరిగింది. కాని ఈవిషయంలో ప్రశంసార్హమైనఫలితాలను సాధించటం జరగలేదు. దిగువ స్థాయిలలో అవినీతి దారి తీసేటటువంటి అధికారాలను కేంద్రీకరించటం జరిగినది. ఇంతేగాక, పరిపాలనా రీత్యా అనులు పరచటం అసాధ్యమైన కొన్ని చట్టాలుకూడా ఉన్నవి. ఇట్టి చట్టాలను రద్దు చేయటమో లేదా కనీసం సవరించటమో జరగాలి. అసమర్థతకు, అవినీతికి ఇతరులకు గుణపాఠంగా ఉండేటటువంటి శిక్ష విధించబడాలి. ప్రాదేశిక భాషలో పరిపాలన జరిగితీరాలి. ఇంతేగాక, సాధ్యమైనంత మేరకు అధికార వికేంద్రీకరణను సాధించాలి.

తాజావార్తలు

విశాఖపట్టణం, అక్టోబర్ 25

విశాఖపట్టణం జిల్లాలో ఇటీవల వచ్చిన వరదలలో ఏడుగురు మరణించినట్టు నేడిక్కడ తెలిసినది,

ఏ.ఐ.సి.సి. సమావేశానికి శ్రీ మీనన్ రాక

హైదరాబాద్, అక్టోబర్ 25

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడికి చేరుకున్న వెంటనే ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని హాజరైనారు. పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ ప్రసంగిస్తుండగా శ్రీ మీనన్ వేదికపైకి వచ్చారు. శ్రీ మీనన్‌ను చూడగానే ప్రేక్షకులు సభా స్థలం మారు మ్రోగేటట్టు కరతాళ ధ్వనులు చేశారు.

విశ్రమించటమనే ప్రసక్తే లేదు

దేశాభివృద్ధికి కాంగ్రెస్ నిర్విరామంగా కృషి చేస్తుందని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

హైదరాబాద్, అక్టోబర్ 25

పాకిస్తాన్ బాగుగా ఉండాలనే భారతదేశం ఎప్పుడూ కోరుతూ ఉంటుందని, పాకిస్తాన్ బాగుపడితే భారతదేశం కూడా లాభం పొందుతుందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

ఎ.ఐ.సి.సి సమావేశంలో పాల్గొంటున్న శ్రీ నెహ్రూ సైనిక శాసనం నెలకొల్పబడటాన్ని గురించి ప్రస్తావించారు. ఆ సంఘటన భారత దేశానికి ఆందోళనకరంగా ఉన్నదని ఆయన అన్నారు. ఆ సంఘటనను గురించి ఇక్కడి పత్రికా రచయితలు వ్రాసిన వ్రాతలు వారికు రతనాన్ని వ్యక్తపరుస్తున్నాయని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెస్ సంస్థకు సంబంధించిన విధానాలపై మాట్లాడుతున్న సందర్భంలో ప్రధాని పై విధంగా తెల్పారు ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఆ సంఘటనలు మనకు ఆందోళన కలిగించినవే. సుప్రీం ఒక పొరుగు దేశంలో, అంటే పాకిస్తాన్‌లో సైనిక పరిపాలన ప్రకటించబడి, ప్రజాస్వామ్యం మూలాలలో నుంచి పెకలించబడటం మనకు ఆందోళన కలిగించేదే. ఇది అన్నమైన విషయం కాదు. నిన్న మొన్నటి వరకు మనలో ఒకరై ఉన్న పాకిస్తానీలకు మన సానుభూతి కనీసం సానుభూతి అయితే తప్పకుండా ఉన్నది. వారు సర్వసమృద్ధితో తులతూగుతుంటే మనం సంతోషిస్తాం, కనీసం వారే సంతోషిస్తాను వారికి కష్టాలు వస్తే నాకు విచారం కల్గుతుంది. కాని ఈ సంఘటనల వల్ల భారత ప్రజల అభిప్రాయాలేమిటనే విషయాన్ని కూడా నేను గమనించవలసి ఉంటుంది. అయినప్పటికీ వారు బాగుంటే అదే మనకు మంచిదేనని నానమ్మకం. అయితే నేను పరిశీలిస్తున్న ఆందోళన మనచేతులలోనే బుద్ధిమంతులైన పత్రికా రచయితలు వ్రాస్తున్నటువంటి ఆందోళనకాదు. వారి (పత్రికా రచయితల) ఆందోళన భయంతో కూడు కొన్నది."

శ్రీ నెహ్రూ కొంచెం కోపంతో ఇంకా ఇలా అన్నారు: "భారతదేశంలో ఇలాటి సంఘటన (సైనిక శాసనం స్థాపన) జరుగుతుందా? ఇక్కడ కూడా ఒక సైనిక నాయకుడో లేక యేదనతో సైనిక ప్రభుత్వం స్థాపించి అధికారం హస్తగతం చేసుకుంటాడా? అలాగే అనేక ప్రశ్నలు ఇక్కడి పత్రికా రచయితలు వేస్తున్నారు. పత్రికా రచయితలంటే, సంపాదకులంటే వారికు గౌరవమే కాని ఒక్కొక్కసారి వారి చిత్రిత లోచనలను, మిడిమిడి జ్ఞానాన్ని చూస్తే వారికు ఆశ్చర్యం కల్గుతుంది. అయితే నేనిప్పుడు పాకిస్తాన్ గురించి మాట్లాడటం లేదు. భారతదేశం యొక్క సమస్యలే నాకు చాలు."

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో అధికభాగం దేశ అంతరంగిక సమస్యలకే వినియోగించారు. సహకార పద్ధతిపై కుటీరాలాది ప్రజల జీవన వ్యవస్థను అభివృద్ధి పరచవలసిన ప్రత్యేకమైన కార్యక్రమాన్ని గురించి శ్రీ నెహ్రూ ఆవేశంతో మాట్లాడారు.

అవడి కాంగ్రెస్ మహాసభలో నిర్ణయించిన ప్రకారం సోషలిస్టు వ్యవస్థ సమాజాన్ని నెలకొల్పుటమే మనలక్ష్యమని కాంగ్రెస్ వాదులు అన్ని వేళలందూ జ్ఞాపకముంచుకోవాలని ప్రధాని అన్నారు.

ఈ రోజు ఉదయం జరిగిన రహస్య సమావేశంలో కొందరు సభ్యులు తృతీయ ప్రణాళిక ఆకారం కొంత

(మిగతా రెండవ పేజీలో)

లఘు పరిశ్రమలకు తగు ప్రాధాన్యం

సనత్‌నగర్ పారిశ్రామిక క్షేత్ర ప్రారంభోత్సవ సందర్భంగా శ్రీ పంత్ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 25

దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ నేడు సాయంత్రం సనత్‌నగర్ పారిశ్రామిక క్షేత్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో చేసిన ప్రసంగంలో భారీ పరిశ్రమలేగాక లఘు, గృహపరిశ్రమల విషయంలో కూడా భారత దేశం చాలా అభివృద్ధి సాధించినదని శ్రీ పంత్ అన్నారు.

భారీ పరిశ్రమలకు, లఘు పరిశ్రమలకు మధ్య వైరుధ్యం ఏమీ లేదని ఉండరాదని శ్రీ పంత్ అన్నారు. అయితే లఘు పరిశ్రమల వంటి భారీ పరిశ్రమలు విశేషంగా ప్రజల దృష్టిని ఆకర్షించటం కద్దు. వాటిల్లో కొంత పోటీ, శత్రుత్వం కూడా పెరగవచ్చు. కాని లఘు పరిశ్రమలు, వాటికి కావలసిన ముడి పదార్థాల కోసం కీలక, భారీ పరిశ్రమలపై ఆధారపడక తప్పదని శ్రీ పంత్ అన్నారు. అయితే, భారీ పరిశ్రమల వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారంకాదు. అందుచేత లఘు పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వక తప్పదని శ్రీ పంత్ అన్నారు. విదేశ మారకానికి సంబంధించిన సమస్య అతి గడ్డుగా పరిణమించటం వల్ల కూడా లఘు పరిశ్రమల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడినదని శ్రీ పంత్ అన్నారు. పారిశ్రామిక క్షేత్రాలు, లఘు పరిశ్రమల అభివృద్ధికి ఎంతైనా తోడ్పడగలవని శ్రీ పంత్ అన్నారు.

తైపే, అక్టోబర్ 25

చైనా సైన్యాన్ని మూడోవంతు తగ్గించాని అమెరికా చేసిన సూచనను కమ్యూనిస్టు ప్రభుత్వం సూచనను పాయంగా అంగీకరించింది.

దీపావళికై సరికొత్త బట్టలు వచ్చాయి
విజైసేల్స్ ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్, మొదటిఫ్లోర్, సుల్తాన్‌బజార్
హైదరాబాద్, ఫోన్: 5427
(A. A.)

అఖిల భారత కాంగ్రెసు సమావేశ సందర్శకులకు మా శుభాభినందనలు!
మీరు కోరిన రంగులలోను, నమూనాలలోనూ, మా స్వంత ఫ్యాక్టరీలో ధర్మవరం సిల్కు చీరలు తయారుచేసి, సరాలంలో ఇచ్చుట మా ప్రత్యేకత
మా వద్ద లెంగుపూరు, కంచి, బెనారస్ సిల్కు చీరలు, గద్వాల్, కోయంబత్తూరు, పరియూర్, కోడంబాకం, వెంకటగిరి, ఉప్పాడ నూలు చీరలు, బ్లౌజు పీసులు, చోలీ కనుములు, వివిధ రకములలో అనేక నమూనాలలో పలురకములు గలవు.
నాణ్యత శ్రేష్ఠం వారికి నమ్మకమైన సంస్థ !!
ధర్మవరం సిల్క్ హౌస్
జనరల్ బజార్, సికిందరాబాద్. (ఫోన్: 74085)
(P. A.)

WE UNDERTAKE INVISIBLE DARNING
VERY REASONABLE CHARGES
Fashions ELECTRIC DRY-CLEANERS
KINGSWAY, PARADISE, RESIDENCY, HAMPALLY, NAMPALLY, NACHIGUDA

గమనిక. మాదుకాణమునకుబ్రాంచీలులేవు
ESTD 1914
అన్నిగ్రామాల కొత్తరకముల చేనేత చీరలు
నీలకంఠంనర్సిములు
చేనేత బట్టల దుకాణం
సుల్తాన్ బజారు (ఫోన్:4907) హైదరాబాద్ ఆ.ప్ర

విశాలాంధ్ర సంవత్సరం

ఆదివారం, అక్టోబర్ 26, 1958
ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి
చతుర్థశి సా॥ 5-30
రేవతి రా॥ 11-41
వర్జ్యం రా॥ 10-3 మొ॥ 11-52

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4809
మేనేజ్‌మెంట్ 4960

ఆదివారం, అక్టోబర్ 26, 1958

శోచనీయం

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం భూదత అనేది లేకుండా చేస్తున్నదని, ప్రభుత్వాధికారాన్ని కమ్యూనిస్టులు పార్టీ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఇంతకు పూర్వం చేసిన ఆరోపణలు నిరాధారమైనవి కావనటానికి తోట కార్మికుల సమ్మె విషయంలో కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరించిన వైఖరిని ఒక ప్రత్యక్ష నిదర్శనంగా ఏ.ఐ.సి.సి. సమావేశంలో కొందరు పేర్కొన్నారు.

కేరళ ప్రతిపక్షాలవారు చేసిన ఆరోపణలకు తగు విధంగా సంజాయిషీ చెప్పుకోనక పోగా, కమ్యూనిస్టు ప్రభుత్వం ఆ ఆరోపణలు నిజమేనని ప్రజలు నమ్మటానికి మరింత అస్కారం ఏర్పడే విధంగా వ్యవహరించటం ఎంతైనా శోచనీయం.

తోట కార్మికుల సమ్మెకు సంబంధించిన వార్తలను బట్టి చూస్తే, ఈ విషయంలో కేరళ ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించినదని చెప్పటానికి వీలు లేకుండా ఉన్నది. కేరళ తేయాకు తోటలలో కాంగ్రెస్ వారు, కమ్యూనిస్టులు రెండు పోటీ కార్మిక సంఘాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్మిక సంఘాలు రెండూ హెచ్చు జీతాలు చెల్లించాలని, మరికొన్ని సౌకర్యాలను కల్పించాలని కోరినవి. కార్మికులలో హెచ్చుమంది తమ సంఘంలోనే ఉన్నారని అంటున్న ఐ. ఎన్. టి. యు. సి. ప్రతినిధులు తోట యజమానులతో సంప్రదింపులు జరపగా, వారి మధ్యగల వివాదాలను మధ్యవర్తి తీర్పుకు సమర్పించాలని ఒక ఒప్పందం జరిగింది. కాని కమ్యూనిస్టులు దీనికి అంగీకరించలేదు. తోట యజమానులు సూటికి 4వ వంతును జీతాలు చెల్లిస్తామని అనగా, సూటికి 20 వంతులు జీతాలు చెల్లించాలని కమ్యూనిస్టు కార్మిక వాయకులు కోరారు. సాధారణంగా ఇటువంటి వివాదాలు ఏర్పడినప్పుడు ప్రభుత్వం మొట్టమొదట రాజీ పరిష్కారానికి ప్రయత్నించి, అట్టి ప్రయత్నాలు విఫలమైతే, వివాదాలను కార్మిక న్యాయస్థానానికి సమర్పించవలసి ఉన్నది. కాని కేరళ కార్మిక మంత్రి కార్మిక వివాదాల పరిష్కారానికి చట్టరీత్యా నిర్దేశించబడిన పద్ధతిని అనుసరించకుండా, కమ్యూనిస్టు కార్మిక సంఘాన్ని బలపరచటానికి గాను ఒక విధ వైఖరిని అనుసరించారు. కార్మిక వివాదాన్ని కార్మిక న్యాయస్థానానికి అప్పచెప్పటానికి ఆయన నిరాకరించారు. తద్వారా ఆయన తేయాకు తోటలలో సమ్మెను ప్రోత్సహించారు. ప్రభుత్వం అండ చూసుకొని కమ్యూనిస్టులు తేయాకు తోటలలో అనేక దౌర్జన్యాలకు పూనుకొన్నారు. పని లోకి వెళ్లటానికి సిద్ధంగా ఉన్న కార్మికులను హడలకొట్టడమే వారి ప్రధానోద్దేశం. వారి దౌర్జన్యాలు మితిమీరినందువల్ల పోలీసులు రెండుమూడు సార్లు తుపాకి కాల్పులు కూడా జరపవలసి వచ్చినది. ఈలోగా, కమ్యూనిస్టు కార్మికుల సమ్మెవల్ల, వారు ఐ.ఎన్. టి.యు.సి. కార్మికులను పని లోకి వెళ్లకుండా చేయటంవల్ల ఉత్పత్తి తీవ్రంగా దెబ్బతిన్నది. కేరళ తేయాకు యావత్తూ విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నందువల్ల ఈ సమ్మె మూలంగా దేశం ప్రస్తుతం ఎంతో అవసరమైన విదేశ మారక ద్రవ్యాన్ని కూడా కోల్పోవలసి వస్తున్నది.

కార్మిక వివాదాలను శాంతియుతంగా పరిష్కరించటానికి అనేక మార్గాలున్నప్పటికీ, వాటిని అనుసరించకుండా, ప్రభుత్వం తన పార్టీ చెప్పుచేతల్లో ఉన్న కార్మిక సంఘంచే సమ్మె చేయించటం, ఆ సమ్మె కొనసాగేటట్టు చూడటం, కార్మికులు ఘోరమైన దౌర్జన్యాలు జరుపుతున్నా వాటిని మాట వరసకైనా ఖండించక పోవటం ప్రజాస్వామ్యంలో కనీవినీ ఎరుగని విషయం. ప్రజాస్వామిక సూత్రాలకు, రాజ్యాంగ నిబంధనలకు నిజంగా కట్టుబడి ఉండాలనుకొన్న ప్రభుత్వం ఈ విధంగా ఎన్నటికీ వ్యవహరించదని ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు. ప్రభుత్వం ఈ విధమైన వైఖరిని అవలంబిస్తే అరాచకం ప్రబలటం తథ్యమని హెచ్చరించక తప్పదు.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ సమావేశం

భారత ప్రతినిధి వర్గ నాయకుడుగా డాక్టర్ రాధాకృష్ణ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

పారిస్‌లో వచ్చేనెల 4వ తేదీనుంచి జరుగనున్న ప్రపంచ వైజ్ఞానిక సంస్థ పదవ సమావేశంలో పాల్గొనటానికి వెడుతున్న భారత ప్రతినిధి వర్గానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నాయకత్వం వహిస్తారు. ఈ సమావేశం డిసెంబర్ 5వ తేదీ వరకు జరుగుతుంది.

భారత ప్రతినిధి వర్గాల సభ్యుల పేర్లు ఇవి: ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి హన్నా మేహాన్, పారిస్‌లో భారత రాయబారి శ్రీ కె. ఎమ్. ఫణిక్కర్, పాటియాలా మహారాజా, హైదరాబాద్‌లోని రీజియనల్ రిసెర్చ్ లేబొరేటరీ డైరెక్టర్ డా॥ హుస్సేన్ జహీర్, రాజస్థాన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ జి. వి. ఛటర్జీ, పార్లమెంట్ సభ్యుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ అజమ్ హుస్సేన్, ప్రొఫెసర్ ఎమ్. ఎస్. సుందరం.

హైదరాబాద్ కౌల్దారీ చట్టం సవరణ

బిల్లును మంత్రివర్గం ఆమోదం

హైదరాబాద్, అక్టోబర్ 25

హైదరాబాద్ భూమి, కౌల్దారీ చట్టంలోని 47 వ ప్రకరణాన్ని సవరించటానికి సంబంధించిన ఒక బిల్లును ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం నేడు ఆమోదించినది. 47 వ ప్రకరణంలోని నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూముల అమ్మకాన్ని రద్దుచేయటానికి ఈ సవరణ ఉద్దేశించబడినది.

ఇంజనీర్లకు ఉద్యోగాలు దొరకవని ఇక భయపడనవసరం లేదు

పారిశ్రామిక యుగావతరణ దృష్ట్యా హెచ్చు అవకాశాలు లభించగలవని శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

హైదరాబాద్, అక్టోబర్ 25

భారతదేశంలో పునరుత్థాన పారిశ్రామికయుగం ఉదయిస్తున్నదనీ, నూత్నయుగావతరణలో సిరిసంపదలతోపాటు, కొన్ని ఒడుదుడుకులు, సమస్యలనుకూడా అనుభవించవలసి వస్తుందనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ హైదరాబాద్ పాలిటెక్నిక్ ప్రస్తుభవనం శంకుస్థాపనోత్సవ సందర్భంగా అన్నారు.

దేశం పారిశ్రామిక జీవితంలో అడుమే అయినప్పటికీ చివరకు ప్రజలకు గిడుతున్నపుడు ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందనీ, ఈ మార్పు పూర్తి కావటానికి భారత కర్షక వర్గానికి చాలా కాలం పట్టగలదనీ దేశంలో వాతావరణ స్థితిగతుల మార్పుకు వీరు నిమిత్త మాత్రులు కాగలరనీ శ్రీ నెహ్రూ అన్నారు.

దీనికి ముందు పాలిటెక్నిక్ ప్రస్తుభవనానికి శ్రీ నెహ్రూ శంకుస్థాపన చేశారు. పార్లమెంట్ సభ్యుడు శ్రీ మీర్ అఫ్జల్‌ఖాన్ విరాళమిచ్చిన 50 వేల రూపాయల మొత్తం ఏడు ఎకరాల భూమితో పాలిటెక్నిక్ స్థాపించబడినది.

1957 వ సంవత్సరంలో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ సంస్థకు వారంభోత్సవం చేశారనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గణనీయమైన సాయం అందిస్తున్నాయనీ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే తన స్వాగతోపన్యాసంలో అన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు లేవనీ పాలిటెక్నిక్ విద్యార్థులు ఇంజనీర్లుగా ఉత్తీర్ణులయ్యేనాటికి రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలు నెలకొల్పబడగలవని ఆశించబడుతున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు రాష్ట్రానికి అవసరమైన ఇంజనీర్లను తయారుచేస్తున్న పాలిటెక్నిక్ సంస్థకు భూరివిరాళమిచ్చినందుకు శ్రీ అఫ్జల్ ఖాన్ ప్రశంసనీయులని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం పెద్ద పరిశ్రమలు లేని కారణాన పాలిటెక్నిక్‌లో ఉత్తీర్ణులైన శిక్షితుల ఉద్యోగావకాశాలనుగూర్చి ముఖ్యమంత్రి సందేహిస్తున్నట్టున్నదని ప్రధాని నెహ్రూ అన్నారు ఇలా భావించటం పరిమిత దృక్పథమనీ, భవిష్యత్తులో ఎంత ఉత్పత్తి అయినప్పటికీ వినియోగించబడగలవి కొన్ని ఉన్నాయనీ, దేశంలో ఇంజనీర్ల కొరత ఇంకా చాలా కాలం వరకు ఉండగలదనీ ఆయన అన్నారు ఇది శక్తి యుగం. ఇంకా ఇంకా శక్తి ఉత్పత్తి కావాలి దేశంలో ఏ మూలకైనా శక్తి ఉత్పత్తి అయినప్పటికీ, అది దేశంలో వినియోగించబడటమే గాక చాలదు కూడా దేశంలో ఈ నాడు శక్తి దాహం ఉన్నది, హెచ్చి పోర్టు అన్నట్టు నేటి మన నాగరికతకే ఉత్పత్తిపై ఆధారపడి ఉన్నది. దేశంలో మరింత శక్తి ఉత్పత్తి చేయటం ద్వారా పారిశ్రామికాభివృద్ధి జరగక తప్పదు అన్నారాయన.

భవిష్యత్ ఇంజనీర్ల ఉద్యోగావకాశాలను ప్రస్తావించి మనం పురోగమించాలంటే వారిశ్రామిక నిర్మాణంలో ఇప్పుడు శిక్షణ పొందుతున్న ఇంజనీర్ల కంటే బహుశ ఇక ముందు శిక్షణ పొందే ఇంజనీర్లయ్యే వారి కంటే ఇంకా ఎక్కువ మంది అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు. భవిష్యత్ ఇంజనీర్లు తమకు పని దొరకదని భయపడ నవసరం లేదని ఆయన అన్నారు పరిశ్రమలో ఉత్తీర్ణులై ఇంజనీర్లయిన వెంటనే పెద్దపదవులు లభ్యంకావు పోవచ్చు నిజమేఅయితే పట్టభద్రులైన వెంటనే పెద్దపదవులకు వారుఅర్హులు కారుఅని ఆయనఅన్నారు. ఈరంగంలో శిక్షితులైనవారికి ప్రభుత్వ శాఖలలోనే గాక, మనంపారిశ్రామిక యుగంలో ప్రవేశిస్తున్నాము గనుక ఇతర శాఖల్లో కూడా ఉద్యోగాలు లభ్యంకాగలవని ఆయనఅన్నారు. ఆంధ్రప్రభుత్వంఉద్యోగాలివ్వాలని ఇంజనీర్లు కాచుకొని ఉండరాదనీ, తమంతటతాముగా ఇంజనీర్లు వృత్తి కల్పించుకొనవచ్చుననీ, పర్వతప్రాంతాలల్లోనదులను, వాగులను వినియోగించుకొని కొద్దియెత్తున జలవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి లఘుపరిశ్రమలను నెలకొల్పటానికి దేశంలో పెక్కు అవకాశాలు కలవనీ శ్రీ నెహ్రూ అన్నారు. ఉద్యోగాలకోసం కాచుకొని కూర్చొనటం అగౌరవం కాకపోయినప్పటికీ, అది శోచనీయమనీ, ప్రోత్సహకరం కాదనీ ఆయనఅన్నారు.

లఘుపరిశ్రమలను అభివృద్ధి చేయటం చాలా అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు. భారీ పాలిటెక్నికులంటి పెద్ద పాలిటెక్నికులు నిర్మించటం అఖిలాషనీయలకు విజ్ఞప్తి చేయదమైనది.

కమిషన్ మూడు నెలలలో నివేదికను సమర్పిస్తుంది.

ఆల్జీరియా భవితవ్యంపై రాయబారాలు

డిగాల్ ఆహ్వానం గూర్చి విప్లవ వాదులలో భేదాభిప్రాయాలు

పారిస్, అక్టోబర్ 24

ఫ్రెంచి ప్రభుత్వానికి, పైరోలోని ఆల్జీరియన్ తిరుగుబాటు నాయకులకు మధ్య అనధికార మధ్యవర్తుల ద్వారా రాయబారాలు జరుగుతున్నవని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

యుద్ధ విరమణ సంధి చేసుకొనటానికి పారిస్ నగరానికి రావలసినదిగా జనరల్ డిగాల్ అందజేసిన ఆహ్వానంపై తిరుగుబాటుదార్లు ఇంకా ఎట్టి నిర్ణయము గైకొన లేదు. జనరల్ డిగాల్ ఆహ్వానంపై తిరుగుబాటుదార్లలో చిలికలు వచ్చినట్టు తెలుస్తున్నది. నేషనలిస్టు నాయకుడు శ్రీ ఫెర్హాత్ అబ్బాస్ యుద్ధ విరమణకు సుముఖంగా ఉన్నాడనీ, కొందరు ముస్లిం నాయకులు మాత్రం చివరి వరకు పోరాటం సాగవలసినదే నని పట్టుబడుతున్నారనీ తెలుస్తున్నది. తిరుగుబాటుదార్ల నిశ్చయం ఏమైనప్పటికీ ఆల్జీరియాలో తిరుగుబాటుకు స్వస్తి వాక్యం త్వరలోనే సంభవమని ఇక్కడ ప్రభుత్వం భావిస్తున్నది.

చాంగ్‌కై షేక్‌తో చర్చలు

డల్లెస్ సంతృప్తి

వాషింగ్టన్, అక్టోబర్ 24

చాంగ్‌కై షేక్‌తో తాను జరిపిన చర్చలు "చాలా సంతృప్తికరమని" ఫార్మోజాలో మూడు రోజులు పర్యటించి నేడిక్కడకు వచ్చిన విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ విలేకరుల గోష్ఠిలో వ్యాఖ్యానించారు.

చాంగ్‌కై షేక్‌తో తాను జరిపిన చర్చలను గూర్చి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు తెలియజేయ గలనని కూడా ఆయన అన్నారు.

ఫార్మోజా సందర్శనం వల్ల తాను, అవకాశాలు హెచ్చిరావా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, శాంతో, యుద్ధమో తేల్చవలసినది కమ్యూనిస్టులేనని, వారి భవిష్యత్ కార్యక్రమం తనకు తెలియదనీ శ్రీ డల్లెస్ అన్నారు.

లెబనాన్ ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలు

బిల్లు రూపొందించటానికి కమిటీ నియామకం

బీరుట్, అక్టోబర్ 24

శ్రీ రషీద్‌కరామి ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలు లభించే విధంగా ఒక బిల్లును రూపొందించటానికి లెబనీస్ మంత్రి మండలి నేడొక కమిటీని నియమించినది.

ఈబిల్లును పార్లమెంట్ ఆమోదించిన పక్షంలో ప్రభుత్వానికి ప్రత్యేక అధికారం లభిస్తుంది. లెబనాన్ ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దటానికి భద్రతను పెంచి నెలకొల్పటానికి బిల్లు ఆమోదించబడిన పక్షంలో ప్రభుత్వం అత్యవసర చర్యలను గైకొన వచ్చు, తిరుగుబాటుదార్ల నుంచి తిరుగుబాటు వ్యతిరేకుల చేతి నుంచి ఆయుధాలను సత్వరచు కొనటానికి కూడా ప్రభుత్వానికి ఇందు మూలంగా అధికారం లభిస్తుంది.

బర్మా ప్రధాని యు నుచిత్తశుద్ధి గురించి దర్యాప్తు

ముగ్గురు సభ్యులతో కమిషన్ నియామకం

రంగూన్, అక్టోబర్ 24

బర్మా ప్రధాని యు నుచిత్తశుద్ధి గురించి విచారణ జరపటానికి బర్మా అధ్యక్షుడు శ్రీ యు విన్ మామగ్ ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిషన్‌ను నియమించారు.

నిన్నటి మంగళవారంనాడు ప్రధాని మంత్రి పదవికి రాజీనామా చేయనున్న శ్రీ యు నుకోరికపైనే ఈ కమిషన్ నియమించబడినదట.

గత పది సంవత్సరాలుగా బర్మా పాలకవర్గంగా ఉన్న ఫాసిస్టు వ్యతిరేక ఫ్రంట్‌లోని రెండు ముఠాలు ఒకదానిపై నొకటి చేసుకొన్న నేరారోపణల దృష్ట్యా కమిషన్ నియామకం జరిగింది

ఈ సందర్భంగా వెలువడిన వదంతులతో యు నుకు వ్యతిరేకంగా కమిషన్‌కు సాక్ష్యం ఇవ్వవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనది.

కమిషన్ మూడు నెలలలో నివేదికను సమర్పిస్తుంది.

1960 లో నైగీరియా స్వాతంత్ర్యం

అయితే తేదీలో కొద్దిమార్పు

లండన్, అక్టోబర్ 21

నైగీరియాకు 1960 ఏప్రిల్ 2 వ తేదీన గాక 1960 సెప్టెంబర్‌లో స్వాతంత్ర్యం ఇవ్వబడుతుందని బ్రిటిష్ వలస రాజ్యాల కార్యదర్శి అలన్ లెన్నాక్స్ బోయిడ్ నైగీరియా నాయకులకు లేఖ తెలియజేయనున్నట్టు నేటి వార్తలు ఇక్కడ కొన్నివర్గాల ద్వారా తెలియవచ్చినది

పరిపాలనాపరమైన, పాంతీయమైనకొన్ని ఇబ్బందులు దృష్ట్యా ఈ మార్పు జరిగిందనీ, నైగీరియా స్వాతంత్ర్యాన్ని సంబంధించి 1960 సెప్టెంబర్‌లో బ్రిటన్ ఒకతేదీని సూచిస్తుందనీ వారుఅన్నారు

1960 ఏప్రిల్ 2 వ తేదీన నైగీరియా సమాఖ్య కంటికి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాలన్న విషయంపై గత యేడాది ప్రారంభించిన సంభాషణలను తిరిగి సాగించటానికిగాను నైగీరియా నాయకులు గత మాసంలో ఇక్కడికి వచ్చారు

నెలరోజుల్లోపాటు జరిగిన చర్చలు, సంప్రదింపుల అనంతరం చర్చనీయాంశాల పట్టికలో అఖరి అంశమైన నైగీరియా స్వాతంత్ర్యం విషయంపై నైగీరియా నాయకులు రేపు చర్చ ప్రారంభిస్తారు.

బ్రిటన్ వలసరాజ్యాలలో అన్నిటికంటె పెద్దదైన నైగీరియా పశ్చిమాఫ్రికాలో ఉన్నది జనాభా 35 మిలియన్‌లు. విస్తీర్ణం 87,52,50 చదరపు మైళ్ళు నైగీరియా స్వాతంత్ర్యం విషయంపై బ్రిటన్ వచ్చే సోమవారంనాడు అంతిమ ప్రకటన చేయవచ్చునని భావించబడుతున్నది.

హైదరాబాద్, అక్టోబర్ 25

నగరంలో ప్రధాని నెహ్రూ పాల్గొంటున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ రేడియో రేపు రాత్రి 9-45 గంటలకు ఒక ప్రత్యేక వార్తా కార్యక్రమాన్ని ప్రసారం చేయనున్నది.

'ఇంగ్లీషుకు స్వస్తి చెప్పటం యేనాటికైనా తప్పదు'

మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

హైదరాబాద్, అక్టోబర్ 24

ఆంగ్లేయ భాష లేక పోతే భారత దేశం బతుకు లేదని వాదించే కొందరు ప్రముఖుల వాదనతో తాను యేకీభవించనట్లు మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు యీ నాడిచటి తమిళ సంఘీయులు, ఆయనకూ, మద్రాసు దేశీయశాఖా మంత్రి శ్రీ భక్తవత్సలం గారికి సలిపిన సన్మాన సందర్భంలో వెల్లడించారు.

'ఏనాటికైనా ఆంగ్ల భాష మరొక భారతీయ భాషకు స్థానమిచ్చి తీరాలి ఆ ఆంగ్ల భాషను తొలగించగల మరొక భాషను అభివృద్ధి పరచుటనే విషయంలో భారతీయులు తీవ్ర కృషి చేయవలసి ఉంది. అని కూడా ఆ సన్మాన సభలో శ్రీ సుబ్రహ్మణ్యం గారు విశదపరిచారు

భాషా ప్రాతిపదిక మీద భారత దేశం విభజింపబడటంతో భాషా విషయక మైన దురభిమానం ఒకటి మన దేశంలో తల చూపింది ప్రజలిప్పుడిప్పుడే ఆదారభిమానం నుంచి బయటపడుతూ ఉన్నారు. అనికూడా శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

దేశ భాషలుగా పరిగణింపబడినభాషలన్నీ అభివృద్ధి పొందటానికి సమానావకాశాలుండాలనీ, అయారాష్ట్రాలలో ఉన్న అల్పసంఖ్యాకులకు సంబంధించిన భాషలు అభివృద్ధిపొందటానికి అనువైన అవకాశాలు కల్పించటం ఆయారాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతఅనీ, అలా జరగకపోతే భారతీయ ఐక్యత కేభంగం వాటిల్లుతుందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యంగారు యీ సందర్భంలో ఉద్ఘాటించారు. ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న తమిళులు ఆయా ప్రాంతీయ భాషలను నేర్చుకోవాలనీ, అచటివారితో సౌహార్దాన్ని పొందాలనీ ఆయా రాష్ట్రాల అభివృద్ధికి, శ్రేయస్సుకూ పాటుపడాలని కూడా ఆయన ఉద్బోధించారు.

అనంతరం భక్తవత్సలంగారుమాట్లాడుతూ తమిళ నాడులో ఒకవర్గంవారు ప్రత్యేక తమిళ రాష్ట్ర నిర్మాణాన్ని కోరుతున్నారనీ, వారు దాని పరిణామాన్ని ఆలోచించకుండా ఉన్నారనీ ప్రత్యేక తమిళ రాష్ట్ర నిర్మాణమే జరిగితే, యితర రాష్ట్రాలలో వారీనాడు అనుభవిస్తున్న హక్కులను అప్పుడు వారు అనుభవించటం జరుగదనీ వెల్లడి చేశారు.

"ఇతర రాష్ట్రాలలో తమిళులు ఎందరో ఉన్నారు, తనాడు వారికి యే విధమైన ప్రతిబంధకాలూ లేవు తమిళనాడు భారత దేశంలోని అంతర్భాగంగా ఉండక, వేరైపోతే పరిస్థితులుకూడా వేరువిధంగా ఉండటం జరుగుతుంది. అందుకనే యీ ప్రత్యేక తమిళనాడు నిర్మాణానికి తమిళులలో అధికసంఖ్యాకులు అంగీకరించటంలేదు" అని కూడా శ్రీ భక్తవత్సలం విశదపరిచారు.

భారతదేశపు ఐక్యతకు విఘాతం కలిగించే తత్వాన్ని విరుద్ధావాదించాలని ఉద్బోధిస్తూ శ్రీ భక్తవత్సలం తమ ఉపన్యాసాన్ని ముగించారు

పాఠశాలలో శాస్త్రబోధన

వర్క్‌షాపుకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 22

ప్రాథమిక పాఠశాలలలోని జాగ్రఫీ పాఠశాలలలోనూ శాస్త్ర బోధన చేయడానికి పథకాలు నిర్వచించే నిమిత్తం గత సోమవారం నాడు ఇక్కడ ఒక సంస్థ వర్క్‌షాప్ ప్రారంభించ బడింది, యాదవ్‌భారతి శాస్త్ర ఉపాధ్యాయుల సంఘం స్థాపించిన ఈ సంస్థ రాష్ట్ర విద్యా శాఖాధికారి డాక్టర్ ఎన్. రామలాల్ గారిచే ప్రారంభించ బడింది.

ఈ సంస్థ అక్టోబరు 31 వ తేదీ వరకు చర్చలు జరుపుతుంది. ఈ సమావేశంలో జరిగే చర్చలను సభ వారు చేసే నిర్ణయాలను ఉపాధ్యాయుల ఉపయోగానికి గాను గ్రంథ రూపంలో ప్రచురించాలని ఉద్దేశిస్తున్నారు

ఉపాధ్యాయులు పిల్లలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని డాక్టర్ రామలాల్ ఉపాధ్యాయులనుద్బోధించారు. శాస్త్రబోధ ఇప్పటికంటె సంక్షుభితంగానూ ఆచరణయోగ్యంగాను ఉండడానికి ఏదైనా ఒకపద్ధతిని కనిపెట్టాలనిఆయన ప్రతినిధులను కోరారు

1953లో సంస్థ స్థాపించబడి నప్పటి నుండి జరిగిన పనిని సంఘ కార్యదర్శి శ్రీ ఎ. సి. శుక్లా గారు సమీక్షించారు

ఆగ్నేయ రైల్వే తూర్పు కోస్తా మార్గంలో గండ్లు

చురుకుగా మరమ్మత్తులు జరుగుతున్నట్టు వెల్లడి

కలకత్తా అక్టోబర్ 24

అరిక వర్షాలవల్ల దెబ్బతిన్న ఆగ్నేయ రైల్వే తూర్పుకోస్తా ప్రాంతంలో మార్గాలను పునరుద్ధరించటానికిగాను, 600 మంది పనివారితో రైల్వే ఇంజనీరింగ్ అధికారులు అహోరాత్రులు పని చేస్తున్నారు

రాళ్ళుకుక్కలు, ఇసుక, బురదతో 500 వాగులకు పైగా దెబ్బతిన్న మార్గాల వద్దకు చేరవేయబడినవి. తూర్పు కోస్తా మార్గంలో పడిన ఐదు గండ్లలో ఇంతవరకు మూడు పూడ్చబడినవి రాయపూర్- విజయనగరం మార్గంలో గత 28వ తేదీ నుంచి తిరిగి రైళ్ళు రాకపోకలు సాగుతున్నవి విజయనగరం-చీపురుపల్లి రోడ్డు మరమ్మతు చేయబడినందున, చీపురుపల్లివద్ద నిలిచిపోయిన పూరి-హైదరాబాదు రైలు ప్రయాణీకులను చేరవేయటానికి రైల్వే అధికారులు ప్రత్యేకంగా రెండు బస్సులను ఏర్పాటు చేశారు. తిరిగి ప్రకటన జరిగేవరకు 4 అప్, 4 డౌన్ మధ్యానుమెయిల్ బండ్లు నాగపూర్, విజయవాడల మీదుగా ప్రయాణిస్తాయి.

శ్రీ రాజలింగం గారికి సన్మానం

వరంగల్, అక్టోబరు 20

ఇటీవల అల్లుసూనములు అమెరికాలో పర్యటించివచ్చిన శ్రీ యం. యస్. రాజలింగంగారు నేడు వరంగల్‌లో ఐ. యస్. టి. యు. సి. ఆధ్వర్యమున ఊరేగింపు జరిగింది. శ్రీ కొమురవెల్లి కాశయ్యగారి తోటలో శ్రీ రాజలింగం గారికి సన్మానసభ జరిగింది. ఈ సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యతిరాజరావు అధ్యక్షత వహించినారు. వివిధ కార్మిక సంస్థలవారు శ్రీ రాజలింగం గారికి పూలమాలలు సమర్పించినారు. శ్రీ యం. యాదగిరిగారు సన్మానపత్రం చదివినారు. శ్రీ గోవిందరావు స్వాగతమిస్తూ హనుమంతరావు కమిటి సిఫారసులు ప్రభుత్వం అమలుపరచేటట్లు చేయడానికి శ్రీ రాజలింగంగారు సర్వశక్తులూ వినియోగించాలని కోరినారు.

హామాలి యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎలగందుల వైకుంఠం ప్రసంగిస్తూ తమ యూనియన్ ఎదుర్కొనుచున్న కష్టాలను వివరించారు. వాటిని తొలగించడానికి ప్రయత్నించాలని కోరారు శ్రీయుతులు తెరుకు శాంతయ్య, డా॥ టి. యస్. మూర్తి, అరిశెళ్ళ బుచ్చయ్య, బి. హెచ్. చంద్రమౌళీశ్వరరావు ప్రసంగించిన తర్వాత శ్రీ రాజలింగం ప్రసంగిస్తూ అమెరికాలో ప్రజాస్వామ్యం, రాజకీయపార్టీల వ్యవస్థ, పారిశ్రామిక రంగంలో అమెరికా సాధించిన విజయం. భారత దేశం సాధించవలసిన అభివృద్ధి మొదలైన విషయాలను వివరించారు.

రాశి శ్రీ వరాహగిరి శంకర్ వెదురు పారిశ్రామిక సహకారసంఘం పక్షాన శ్రీ రాజలింగంగారి గౌరవార్థం విందు ఏర్పాటుచేసినారు. ఈ విందులో కార్మికులు, నాయకులు, కార్యకర్తలు చాలామంది పాల్గొన్నారు. (స్వ వి)

జోర్డాన్ నుంచి బ్రిటిష్ సేనల నిష్క్రమణ ప్రారంభం

అమన్, అక్టోబర్ 25

ఇరాక్‌లో విప్లవం సందర్భంగా హుసేన్‌రాజు విజ్ఞప్తిని పురస్కరించుకొని మూడునెలల క్రితం ఇక్కడికి వచ్చిన బ్రిటిష్ పారాచూట్ దళాలు నేటిముంచి జోర్డాన్ నుంచి నిష్క్రమించటం ప్రారంభించినవి

సమితి పరిశీలకులు అజమాయిషీ చేసిన మార్గంగుండా సిరియా సరిహద్దు వాటి వైపు సమీపంగా వారు బ్రిటిష్ జీపులలోటారు వచ్చే బుధవారంనాటికి తరలి పు అంతా పూర్తికాగలదు.

వాషింగ్టన్, అక్టోబర్ 24

రష్యా మరొక "పెద్దరకం" అణ్వస్త్రాన్ని ప్రయోగించినదని అమెరికా అణుశక్తికమిషన్ నేటిరాత్రి ప్రకటించినది.

సెప్టెంబర్ 30 నుంచి పాటవ పరీక్షలను పునఃప్రారంభించిన తరువాత రష్యా ఇంతవరకు 18 ప్రయోగాలను చేసినది.

భారతీయ రచయితల సమితి

హైదరాబాద్ శాఖకు ప్రారంభోత్సవం

హైదరాబాద్ అక్టోబర్ 25

భారతీయ రచయితల సమితి హైదరాబాద్ శాఖకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యులు లోయి భీమన్నగారు మొన్న విజయదశమినాడు ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ భీమన్న ఇలా అన్నారు:

"మీరు చేయదలచినపని చేస్తూన్నది చాల ప్రశంసనీయమైనది. పార్టీ వైభవాన్ని మరచి, అభ్యుదయమనే పేరుతో చలామణి అవుతున్న నేటి సాహిత్యలోకంలో తిరిగి పెద్దగా మార్పులు తీసికొని రావటానికి కృషి చెయ్యాలి ఆంధ్రరాజధాని నగరంలో విజయదశమినాడు భారతీయ రచయితల సమితివారు ఏర్పడడం చాలా శుభసూచకమైనది ప్రారంభోత్సవ సభ ఈనెల 21 వ తేదీన కాలాతీ మందిర ప్రాంగణంలో జరిగినది.

సమితి కార్యకలాపాలను సభ్యులకు వివరిస్తూ శ్రీ శ్రీనివాసమూర్తిగారు డిటెక్టివ్ కథలవంటి చౌకబారు "సాహిత్యాన్ని" విసర్జించి రచయితలు పాఠకులను రంజింప జేయుటకు మాత్రము వాయక జాతీయదృక్పథాన్ని ప్రతిబింబింపజేసే రచనలకు పూనుకోవాలని అన్నారు.

కథా సాహిత్యాన్ని గురించి వివరిస్తూ "శారద" మాసపత్రికా సంపాదకులు శ్రీ చంద్రమౌళి వేంకటకృష్ణగారు ఆంగ్లేయులు మన దేశం నుంచి వైదొలగిన తర్వాత ప్రతి క్రియాత్మక రచనల కలవాటు పడ్డ రచయితలకు ఇంకేకథా వస్తువు లేకపోయినదనీ పాంపారిక విషయాలు కృతిమ ప్రేమ డిటెక్టివ్ కథల లాంటి విషయాలను తీసికొని సాహిత్య అంధాకరణమే అభ్యుదయమని డిల్లిభావించే వక్రవాదానికు దిగ జారుతున్నవ్ దన్నారు. వీటి పిల్లల చాపల్యాన్నాకర్షించడం తప్

ఎ. ఐ. సి. సి. సమావేశ దృశ్యాలు

ఏ.ఐ.సి.సి. సమావేశం తొలి రోజున ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పిరతల రంగారెడ్డిగారు స్వాగతోపన్యాస మిస్తున్న దృశ్యం



[illegible] ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం



కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నాగార్జునసాగర్‌లో కార్మికుల సభలో ప్రసంగిస్తున్న దృశ్యం

బొంబాయి, మైసూరు సరిహద్దు వివాదం

ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శ్రీపంత్ చర్చలు

హైదరాబాద్, అక్టోబర్ 24

బొంబాయి మైసూరు సరిహద్దు వివాదాలపై దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవింద్ వల్లభ్ పంత్ ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

శ్రీ పంత్ మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజ్ అర్స్, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్‌తోను వేర్వేరుగా చర్చలు జరిపినారట.

ఈ నెల 30 న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ కూడా అయన ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిపిన సంభాషణలతో సరిహద్దు వివాదాల విషయమై రాష్ట్రపతి వారితోనూ తెలుస్తున్నది.

మైసూరు బొంబాయి సరిహద్దు వివాదాల పరిష్కారానికి త్వరలోనే ఒక పాతిపదిక రూపొందించబడగలదని అధికారవర్గానికి సన్నిహితమైన వర్గాల వారు అభిప్రాయపడ్డారు. శ్రీ పంత్ ఇందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని చెబుతున్నారు.

పి. యస్. పి. సమావేశంవాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

గౌహతిలో, నవంబరు 4, 5, 6 తేదీలలో జరుగుతుందనుకున్న ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గసమావేశం వాయిదా వేయబడినట్టుగా పి. యస్. పి. కేంద్ర కార్యాలయం యీ రోజున ప్రకటించింది.

ఈ పార్టీ జాతీయ కార్యవర్గం డిసెంబరు మాసంలో పూరీ (ఒరిస్సా) లో సమావేశమౌతుంది.

కావలెను

కాలువల అమ్మకానికి పార్ట్ టైమ్ ఏజంట్లు కావలెను వివరాలకు, ఉచిత కాటలాగుకు వ్రాయండి.

Girson Knttting Works, Ludhiana (20)

ఆంధ్ర

సుప్రసిద్ధ

గర్భాశయగడ్డ

నివారిణి

క్లాసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14.

ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:-

సీతారామ జనరల్ స్టోర్స్

ఏజన్సీస్

విజయవాడ — సికిందరాబాదు

దేశీయ మాంసాహార భోజనం కావలెనంటే

ఎల్లప్పుడూ గుర్తుంచుకోనండి

నుట్టన్, చికెన్, బిర్యానీ, కూర్మా, వసిందా మటన్ రోల్స్

రాత్రి 10 గంటలనుంచి ప్రత్యేకమైన సహారీ లభించును

వేడివేడి రొట్టెలు, ప్రత్యేక పరోటాలు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాయి.

ఒకసారి విచ్చేయండి, సౌకర్యవంతమైన గదులుకూడా దొరుకును,

అజీజియా హోటల్

బోర్డింగ్ అండ్ లాడ్జింగ్

స్టేషన్ రోడ్, నాంపల్లి, ఫోన్: 4816

సికిందరాబాద్‌లోని పిచ్చివాండ్ల బంధువులకు ఒక శుభవార్త

నా కుమార్తె, రాధాబాయి పిచ్చితో బాధపడ తూండేది. ఎన్నో చికిత్సలు చేయించినా, తాయిలు కట్టించినా నయం కాకుండనలనరాజనైద్య పండిట్ మనోహర్‌లాల్ మిశ్రా: హుసేనీ అలం, పిచ్చి అనుపత్రి చౌక్ హైదరాబాద్: చార్ మినార్, హైదరాబాద్‌వారి మూడు మాసాల చికిత్తతో పూర్తిగా నయమైంది. చికిత్స కైన ఖర్చు నెలకు రు 75/ మొదటి అయిల్ ఖరీదు 4/- రాజయ్య మేస్త్రీ, మెటల్ వర్క్స్, పికెట్, సికిందరాబాద్.

ప్రతి కుటుంబం కూడా చూడగోరే అద్భుతమైన చిత్రం

సందీప్ చిత్రవారి

కారిగర్

సంగీతం: సి. రామచంద్ర దర్శకత్వం: వసంత్‌జోగ్లేకర్

అశోక్‌కుమార్, నిరూపారాయ్, ఓంప్రకాష్, లలితాపవార్, జాగీర్దార్, సుమతిగుప్త, నానాపాల్సికర్, హెలెన్, మీనూముంతాజ్, ఆగా

నేడు 3 ఆటలు: 8-30, 6-30, 9-30

రాయల్ హైదరాబాద్ — కృష్ణ హైదరాబాద్ — మినర్వా సికిందరాబాద్

(Screen) — యునైటెడ్ ఫిల్మ్స్ రిలీజ్ —

తృతీయ ప్రణాళిక లక్ష్యం

అనధికార తీర్మానం

హైదరాబాద్, అక్టోబర్ 24

ప్రజాస్వామిక సోషలిస్టు సమాజ స్థాపనలో మరొక ముఖ్యఘట్టం కాగల తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆర్థిక సాంఘిక లక్ష్యాలను రూపొందించటానికిగాను ఒక సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్.ఎన్. మిశ్రా అనధికార తీర్మానాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బలపరచ నున్నట్టు తెలుస్తున్నది.

బొంబాయి రాష్ట్రంలోని ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాల ఏకీకరణ

హైదరాబాద్, అక్టోబర్ 24

బొంబాయి రాష్ట్రంలోని ఆరు ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాల ఏకీకరణకు గాను కాంగ్రెస్ నియమావళికి ప్రస్తుతం ఏ.ఐ.సి.సి సమావేశంలో ఒక సవరణ ప్రతిపాదింపబడగలదని అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేడు ప్రకటించారు:

ప్రాంతీయ సంఘాలన్నిటినీ ఏకీకృతం చేయటానికి కాంగ్రెస్ నిశ్చయించినదని, ఇందుకుగాను కాంగ్రెస్ నియమావళి తగు విధంగా సవరించబడగలదని శ్రీ ఢేబరు అన్నారు.

చాందీఘర్, అక్టోబర్ 24

పంజాబ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తరఫున కొత్త పంటల ధాన్యాన్ని, నియ్యాన్ని సేకరించటం ప్రారంభించినది. ఇంత వరకు 1 లక్ష 10 వేల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించబడినవి.

కాంగ్రెస్ అధ్యక్షుని ఏడెన్ ప్రయాణం

హైదరాబాద్, అక్టోబర్ 24

మహాత్మాగాంధీ స్మారక సంస్థాంగా నిర్మింపబడనున్న భవనానికి శంకుస్థాపన చేసే నిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ఢేబర్ ఈ నెల 27 వ తేదీన బైదేరి ఏడెన్ వెడుతున్నారు.

గాంధీ స్మారకచిహ్నాన్ని ఏడెన్ భారతీయుల అసోసియేషన్ నిర్మిస్తున్నది. ఈ అసోసియేషన్ వారి ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ ఢేబర్ ఏడెన్ వెడుతున్నారు. వారు నిర్మించదలచిన భవనంలో ఒక గ్రంథాలయం, పఠనాలయం, కొన్ని సాంఘిక సంస్థలు ఉంటాయి. శంకు స్థాపన మహోత్సవం ఈ నెల 31 వ తేదీన జరుగుతుంది.

శ్రీ ఢేబర్ హైదరాబాద్‌నుంచి ఈ నెల 27 వ తేదీ మధ్యాహ్నం విమానంలో బైదేరి బొంబాయి వెళ్ళి అక్కడనుంచి ఆరోజు రాత్రి విమానంలో ఏడెన్‌కు బైలుదేరుతారు. ఆయన తిరిగి అక్టోబర్ 30 వ తేదీన భారతదేశానికి వస్తారు.

అఫ్‌జల్‌గంజి మండల కాంగ్రెస్ కమిటీ

హైదరాబాద్, అక్టోబర్ 22

అఫ్‌జల్‌గంజి మండల కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశం అక్టోబరు 19 వ తేదీన శ్రీ వి. బాలరాజు గుప్తగారి అధ్యక్షతన జరిగినది.

మండలి అధ్యక్షుడు శ్రీ రాంచందర్ గౌడ్ రాజీనామాను అంగీకరించడమైనది.

రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ దుర్వాసులు గుప్తగారి పర్యవేక్షణ క్రింద జరిగిన కూడవ ఎన్నికలలో శ్రీ వి. బాల్‌రాజ్ గుప్త అధ్యక్షులుగాను, ఎమ్. నరసింహంగారు ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు. శ్రీ వి. మహేంద్రప్రతాప్ గారిని కార్యదర్శిగా అధ్యక్షులు నియమించారు.

సీతంపేటలో గాంధీ జన్మదిన నవరాత్రులు

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

సీతంపేట, అక్టోబరు 11

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా సీతంపేట గ్రామంలో అక్టోబరు 2వ తేదీనుంచి 10వ తేదీవరకు గాంధీజీ జన్మదిన నవరాత్రులు మహా వైభవంగా జరుపబడినవి. ఈ సందర్భంగా గ్రామస్థులు కుమారు ఒక మైలు నిడివి కల రోడ్డును నిర్మించారు. ఈ ఉత్సవాలను చూడడానికిని, వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికిని ఇల్లెందు తాలూకా తహసీల్దారు శ్రీ వి.ఆర్. నరసింహారావుగారు, ఆరమయావ పదయాత్ర చేస్తు ఉండిన రాజ్యసభ సభ్యులు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డిగారు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ బలగం వెంగళరావుగారు మొదలైన మహనీయులు విచ్చేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ గ్రామ పరిశుభ్రత, పిల్లల పోషణ, రహదారుల సరవ్మత్తు, రామనామ సంకీర్తనలు గ్రంథపఠనం మొదలైన కార్యక్రమాలు నిర్వర్తించబడినవి. శ్రమదానంతో నిర్మించబడిన రోడ్డు అక్టోబరు 10వ తేదివాటికి పూర్తి అయింది. ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ పి.సి. జేమ్స్‌గారు రోడ్డును 10వ తేదీ ఉదయం ప్రారంభిస్తూ గాంధీ సిద్ధాంతాలనుగూర్చి మన ప్రభుత్వం సాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలనుగూర్చి వివరించారు. తరువాత కలెక్టరు అధికారులతో కలిసి రోడ్డుమీద ఒక మైలు కాలినడకను వెళ్ళారు.

తరువాత గ్రామప్రజల సమక్షాన శ్రీ కొండపల్లి కృష్ణయ్యగారు కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని లావూరి ఛాస్ భూమికి 4గురు రైతులకు పట్టా ఇవ్వబడినవి. సర్టిఫికెట్లు కూడా కలెక్టరు పంచిపెట్టారు. తరువాత గ్రామంలో ఇళ్ళను పరిశుభ్రంగా ఉంచుకొన్న 9 మంది స్త్రీలకు కలాపాలనుగూర్చి వివరించారు. తరువాత కలెక్టరు అధికారులతో కలిసి రోడ్డుమీద ఒక మైలు కాలినడకను వెళ్ళారు.

తరువాత గ్రామప్రజల సమక్షాన శ్రీ కొండపల్లి కృష్ణయ్యగారు కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని లావూరి ఛాస్ భూమికి 4గురు రైతులకు పట్టా ఇవ్వబడినవి. సర్టిఫికెట్లు కూడా కలెక్టరు పంచిపెట్టారు. తరువాత గ్రామంలో ఇళ్ళను పరిశుభ్రంగా ఉంచుకొన్న 9 మంది స్త్రీలకు బహుమతులు ఇవ్వబడినవి.

తరువాత సిరిపురం సాంఘిక సంక్షేమ కేంద్రం బాలబాలికలు ఒక నాటికను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమాలలో ఇల్లెందు తాలూకా నాయబ్ తహసీల్దార్ శ్రీ జానకిరాం పాల్గొన్నారు. సాయంత్రం అన్నదానం జరిగింది. గాంధీజీ చిత్రపటం ఊరేగించబడింది. నవరాత్రి ఉత్సవాలు జయప్రదంగా సమాప్తమైనవి.

సూర్యాపేట తాలూకాలో పదయాత్రలు

గోరంట, అక్టోబరు 24

సూర్యాపేట తాలూకాకు చెందిన 11 మండలాల్లో పదయాత్ర కార్యక్రమం విజయవంతంగా నెరవేరినట్లు మాకు చేరి సమాచారంవల్ల ధృవపడుతోంది

ఈ పదయాత్రలలో తాలూకాలనుంచి వచ్చిన ప్రత్యేక సభ్యులు మండలాల అధ్యక్ష కార్యదర్శులు స్థానిక కార్యకర్తలూ సమైక్యంగా, ఉత్సాహంతో, పాల్గొనినట్లు తెలియవస్తోంది.

నాగారం మండలంలో, అక్టోబరు 5 వ తేదీన, ఆంధ్రప్రదేశ్ స్థానికసంస్థల శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు, తాలూకా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ టి. వి. సీతారామారావు మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. సోమయ్య, తదితర కాంగ్రెసు కార్యకర్తలు పదయాత్ర గావించారు.

గోరంట మండలంలో, ప్రభాతభేరి, జండావందనం, బహిరంగసభ మొదలగు కార్యక్రమాలతో శ్రీయుతులు వస్త్రాం నర్సయ్య, టి. వి. కృష్ణమాచార్య, వి. సోమయ్య కె. నారాయణ బైపురుషోత్తం ఏ నూరిబాబు ఇంకా యితర కార్యకర్తలతో, పదయాత్ర కార్యక్రమం విజయవంతంగా నెరవేరింది ఈ సందర్భంలో గాంధీనూరులో ప్రజానీకం యొక్క స్థితిగతులను గురించి, ముఖ్యంగా హరిజనుల సాధకబాధకాలను గురించి తెలుసుకోవడం జరిగింది.

నూతన కల్ మండలంలో, గాంధీవాదులు శ్రీ చానా గారు, మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి వెంకట నర్సయ్య, జి వీరయ్య మొదలగ కార్యకర్తలు పదయాత్ర గావించారు. ఇవేగాక, శిశింకొండతుంగతూర్తి ఇనూపేట, పెన్ పహాడ్, యర్కారం, తిర్మలగిరి, అర్వపల్లి మొదలగు మండలాలలో తాలూకా ప్రముఖ నాయకులు ప్రముఖ కార్యకర్తలు పదయాత్ర గావించినట్లుగా తెలుస్తోంది. 9 వ తేదీ తుంగతూర్తి మండలానికి చెందిన చెందపటి గ్రామంలో గొప్ప బహిరంగ సభజరుపబడింది సభలో అనేక వేలమంది జనులు పాల్గొన్నారు.

ఈ సందర్భంలో పంచాయతి బోర్డు సహాధ్యక్షులు రాజు సోమయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ టి. వి. సీతారామారావు, టి.వి.కృష్ణమాచార్య ఆర్. రాజేశ్వరరావు, డాక్టర్ శర్మ మొదలగు వారలు గాంధీ సిద్ధాంతాలగూర్చి కాంగ్రెసు పరిపాలనాభివృద్ధి గూర్చి, కాంగ్రెసు సోషలిజం గూర్చి కమ్యూనిస్టుల తప్పుడు విధానాలను గూర్చి సభలో ఉపన్యసించారు. తరువాత యస్.యల్.దాసుగారి దళం బుర్రకథ చెప్పారు.

బహిరంగ సభకు, చెన్నిన వారిపట్ల దానితో సహకరించిన వారిపట్ల, ద్వేషాన్ని ప్రకటిస్తూ దానికి, అధ్యక్షత వహించిన సోమలింగయ్య గారిని. కమ్యూనిస్టులు అసభ్యకరంగామాట్లాడి దూషించినట్లుగా తెలుస్తున్నది. ఈ విషయంలో కొందరు కమ్యూనిస్టులుగ్రామస్థులను బెదరిస్తూ భయోత్పాతాన్ని కలిగిస్తున్నారని ఇక్కడికి వార్తలుచేరుతున్నవి.

పాకిస్తాన్‌లో కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు

ప్రధానిగా జనరల్ అయూబ్ ఖాన్ నియామకం

కరాచీ, అక్టోబరు 24

జనరల్ మహమ్మద్ అయూబ్ ఖాన్ ప్రధాన మంత్రిగా, 12 మంది మంత్రులతో పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఇస్కందర్ మీర్జా నేడు కేంద్ర మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు.

జనరల్ అయూబ్ ఖాన్, ప్రధాన మంత్రిగాను, ప్రధాన సైనిక పాలకుడుగాను వ్యవహరిస్తారు. రక్షణ, కాశ్మీర్ వ్యవహారాల మంత్రిత్వశాఖలు ఆయనకు అప్పగించబడినవి. శ్రీ మంజూర్ కాదిర్ విదేశాంగ మంత్రిగాను, లెఫ్టినెంట్ జనరల్ అజామ్‌ఖాన్ పునరావాస శాఖామంత్రిగాను, లెఫ్టినెంట్ జనరల్ బరీ ఆరోగ్య సాంఘిక సంక్షేమ శాఖల మంత్రిగాను నియమించబడినారు.

మిగిలిన మంత్రులలోనూ, శ్రీ ఎఫ్.ఎమ్ ఖాన్, శ్రీ వాజీర్ రహమాన్, లెఫ్టినెంట్ జనరల్ కె.ఎమ్. షేక్, అబ్దుల్ కాసింఖాన్, శ్రీ హఫీజ్ రహమాన్‌ఖాన్, శ్రీ జుల్ఫికార్ భుట్టో, శ్రీ షాకోయబ్, మోహిమ్ మహమ్మద్ ఇబ్రహీం.

తూర్పు పాకిస్తాన్ ఆర్థిక దుస్థితి

మంత్రివర్గాల అపక్రమత్వవల్ల ప్రభుత్వానికి 50కోట్ల నష్టం

ఢాకా, అక్టోబరు 23

తూర్పు పాకిస్తాన్ ఆర్థిక స్థితిగతులను బాగు చేయటానికిగాను ఆర్థిక చర్యలను గైకొనే విషయమై ప్రధాన సైనిక పాలకుడు జనరల్ అయూబ్ ఖాన్ ఆదేశాలు పంపాడని నేడు వెలువడిన ఒక ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడినది.

మిగిలిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయించాలని కూడా జనరల్ అయూబ్‌ఖాన్ ఉత్తరువులను జారీ చేశాడు. వెనుకటి మంత్రివర్గాలు భాధ్యతా రహితంగా, అధ్వాన్నంగా తయారు చేసిన ఆర్థిక పరిస్థితిని ప్రజలకు తెలియ జేయటానికి గాను ఈ ప్రకటన చేయబడినదట

తేయాకు తోట కార్మికుల సమ్మె విరమణ ప్రయత్నాల వైఫల్యం

ట్రివేండ్రం, అక్టోబరు 24

మున్నార్‌లో ప్రస్తుతం సాగుతున్న తోట కార్మికుల సమ్మెకు స్వస్తి చెప్పించటానికి, నేటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న సమ్మెనుని వారించటానికి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కార్మిక మంత్రి) శ్రీ టి వి థామస్ అలుపు తుణంలో జరిపిన ప్రయత్నాలు విఫలమైనవి

శ్రీ నంబూద్రిపాద్ నేడు తోట యజమానుల సంఘం ప్రతినిధులతో ఒక గంటసేపు సంభాషణలు జరిపారు కాని, సమావేశానంతరం, సంభాషణలు ఎట్టిఫలితాన్ని సాధించకుండానే ముగిసినవని తోట యజమానుల సంఘ కార్యదర్శి ప్రకటించారు

సంభాషణలు విజయవంతమైనవా అని టి ఐ విలేఖరి ప్రశ్నించగా, ప్రస్తుతం ఏమీ చెప్పలేనని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

నిరాయుధీకరణ సమస్య

రాజకీయ సంఘంలో ఇండియా, తీర్మానం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, అక్టోబరు 24

నిరాయుధీకరణ చర్చలు యుద్ధాన్ని [illegible] పరిష్కారానికి సమర్థవంతమైనవి. యుగోస్లావియా ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని భారత ప్రతినిధి శ్రీ అర్జున్ లాల్ నేడు సమితి రాజకీయ సంఘంలో ప్రతిపాదించారు.

నిరాయుధీకరణకు సంబంధించి సమితిలో పార్టు పార్టు చర్చలు జరిగినవి. ఈ చర్చల వల్ల కార్యరూపం సాధించబడిన దేమీ లేదు శ్రీ లాల్ అన్నారు. నిరాయుధీకరణ కమిషన్‌ను 81మంది సభ్యులతో సంస్థగా విస్తృతం చేయ బడాలన్న సంకల్పంతో యుగోస్లావియా, భారత దేశాలు కలసి ఈ తీర్మానాన్ని రూపొందించాయని శ్రీ లాల్ అన్నారు నిరాయుధీకరణ సమస్య ఒకటి రెండు రాజ్యాలకు సంబంధించినది కాదనీ, యుద్ధమే సంభవిస్తే అందులో పాల్గొనని దేశాలు కూడా దెబ్బ తినగలవనీ, అందువల్ల ఇది అన్ని దేశాలకు సంబంధించిన సమస్య అని శ్రీ లాల్ అన్నారు.

వాషింగ్టన్, అక్టోబర్ 24

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడు వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ సింక్లియర్ వీక్స్ రాజీనామాను అంగీకరించి, ఆయన స్థానానికి సదరు పదవికి శ్రీ లూయిస్ స్ట్రాస్‌ను నియమించారు.

ప్రెసిడెంట్

పౌంటెన్ కలాలు

ముద్రణ, * ప్యాకింగ్

లేఖనము * ర్యాపింగులకు

సిర్పూరు

కాగితమును

ఉపయోగించండి

ఆర్టుపేపర్, క్రోమోబోర్డులతోసహా అన్నిరకములైన

కాగితములను తయారుచేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్సు

లిమిటెడ్

సిర్పూర్—కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

స్పెయిన్‌లో భారత రాయబారి

లండన్, అక్టోబర్ 23

స్పెయిన్‌లో మాడ్రిడ్ భారతరాయబారిగా నియమింపబడిన శ్రీమతి విజయలక్ష్మి పండిత్ జనరల్ ఫ్రాంకోకు తమ అధికార పత్రాలను సమర్పించటానికిగాను అక్టోబర్ 23వ తేదీన మాడ్రిడ్ పయాణమై వెడుతున్నారు.

శ్రీమతి పండిత్ స్పెయిన్‌లో వారం రోజులు గడుపుతారు. అక్టోబర్ 31 వ తేదీన ఆమె తన అధికార పత్రాలను సమర్పిస్తారు.

శ్రీమతి పండిత్ లండన్‌లో భారత హైకమీషనర్‌గాను, ఐర్లాండ్‌లో భారత రాయబారిగాను పని చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

మహబూబ్‌నగర్ జిల్లాలో రాబి ఉద్యమం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 23

ఈ జిల్లాలో ప్రారంభించబడిన రాబి ఉద్యమం ఫలప్రదమౌతున్నది. మామూలు పంటపైన ఉత్పత్తి 50 శాతం హెచ్చుగా ఉంటుందని అంచనాబడుతున్నది.

ఈ ఉద్యమం 12 తాలూకాలలో 600 గ్రామాలకు విస్తరించబడింది సుశిక్షితమైన 50 దళాలు పనిచేస్తున్నవి. మేలు రకమైన విత్తనాలు సరఫరా చేయడమూ, ఎరువులు వేయడంవల్ల కలిగే ఫలితాలను ప్రదర్శించడమూ, పైరు రక్షణ చర్యలను బోధించడమూ ఈ కార్యక్రమంలో అంతర్భాగంగాఉన్నవి.

దుర్గాపూజ ఊరేగింపు సందర్భంగా కటక్‌లో అల్లర్లు

కటక్, అక్టోబర్ 24

దుర్గాపూజ ఊరేగింపు సందర్భంగా నిన్నటిదినం ఇక్కడ అల్లర్లు జరిగి పోలీసు ఉద్యోగితో సహా 9 మంది గాయపడ్డారు.

ఊరేగింపు [illegible] తీసుకొని వేరుకోటూ [illegible] (దర్గ పిగ్) హోన్ని నదీ తీరాలలో కలపటానికి మధ్యలో కొందరు రౌడీలు జేరి ఊరేగింపులోని ప్రజలపై రాళ్ళు రువ్వారు. దర్గ విగ్రహాన్ని కూడా దెబ్బలు తగిలాయి. పోలీసులు 35 మందిని అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఒక దుర్వార్త ఖరీదు విషయంపై ఒక దుకాణా దారునికీ, దానిని కొనటానికి వెళ్ళిన వ్యక్తికీ మధ్య వచ్చిన తర్వాత అది ఈ అల్లరికి దారి తీసినట్టు తెలుస్తున్నది. ఊరేగింపులోని వ్యక్తులు కొందరు వచ్చి దుకాణాదారుతో దెబ్బలాట పెట్టుకొన్నారట. దానితో పరిస్థితి ముదిరి రాళ్ళవర్షం ప్రారంభమయింది. దుకాణాలలోనుంచి, ఇళ్ళ నడకప్పుల మీదనుంచి ఊరేగింపులోని వారిపై రాళ్ళు నిసరబడ్డాయి.

మా 1959 ఆఫ్‌సెట్ క్యాలండర్లకు, మంచి డిజైన్లుగల డైరీలకు అనుభవమున్న ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమిషను: 0-4-0 స్టాంపులతో వ్రాయండి

Ajanta Art Calender Mfg. Co.
17 Godown St., P. B. 255, Madras-1.

శిక్షణ ఇవ్వబడును

ఎస్. ఎస్. ఎల్. సి. లేక, హెచ్. ఎస్. సి లేక, పి. యు. సి. పాస్ లేక ఫెయిల్ విద్యార్థి, విద్యార్థిని అకు, పోస్టల్ అండ్ రైల్వే మెయిల్ గ్రామోఫోన్లుగను సిగ్నలర్ గను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టరు గను, వైర్ లెస్ ఆపరేటర్ గను, మరియు టెలిఫోన్ ఆపరేటర్లుగను పనిచేయుటకు శిక్షణ ఇవ్వబడును. శిక్షణ కాలము 8 నెలలు టెలిఫోన్ ఆపరేటర్లుగా శిక్షణ పొందదలచిన వారికి 1 నెల మాత్రమే పూర్తి వివరములకు 25 న.పై M. O ద్వారా పంపవలెను.

ప్రిన్సిపాల్
ఆంధ్ర టెలిగ్రాఫ్ అండ్ వైర్ లెస్ ట్రేయినింగ్ కాలేజి పొత్తూరువారి తోట, గుంటూరు-1.

శూలహారిణి



పరిణామ శూలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధం, పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్నా, ఎంత సోడా పుష్పు వేసి యున్నా, ఏ వయసులో యున్నా, బాగుచేయబడును. ఆపరేషన్ అవసరములేదు. 15 రోజుల మందు ఖరీదు రు. 20/- ముందుగా రు. 5/- అడ్వాన్సు పంపవలెను.

అనుభవ వైద్యశాల
నెల్లూరు-ఫోన్ నెం: 71
బ్రాంచ్: 77, గోవిందప్పనాయక్ వీధి మద్రాసు-1. స్టాకిస్టులు: ది పాపులర్ డిస్ పెన్సింగ్ మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్స్ స్టేషన్ రోడ్ సికింద్రాబాద్
(Swastik)

సాంఘిక సంక్షేమానికి భారత సేవక్ సమాజం కృషి

కార్యకర్తల సమావేశ నిర్ణయం వివరాలు

హైదరాబాద్, అక్టోబర్ 24

దక్షిణ భాగంలోని రాష్ట్రానికి చెందిన భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తల సమావేశం శనివారం యీ రోజు ప్రస్తుతం సమాజాన్ని యెదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించింది. ద్వితీయ అఖిలభారత సాంఘిక సేవా సంస్థ సమావేశంలో చేసిన నిర్ణయాలను యీ సమావేశం ఆమోదించింది. వాటిని అమలుజరపటం అవసరమని కూడా నిర్ధారించుకుంది.

ఆహారోత్పత్తిని అధికం చేయటానికి వాటికి తగిన సాధన సంపత్తిని వినియోగించుకోవటానికి, నిర్వహించటానికి, ఆహార ధాన్యాలను సక్రమంగా సరఫరా చేయటానికి, సరసమైన ధరల విక్రయశాలలను నెలకొల్పి నిర్వహించటానికి యీ సమావేశం నిర్ణయించుకుంది.

ఆరోగ్య, పారిశుధ్య విషయాలలో యీ సమాజం, నెల కొక రోజును 'ఆరోగ్య పారిశుధ్య దినం'గా ఏర్పాటు చేయటానికి నిర్ణయించుకుంది. ఆ రోజు సమాజ సేవకులు, స్థానిక ప్రజల సహకారంతో ఆయా ప్రాంతాలలో ఆరోగ్య పారిశుధ్య ఆశయాలను ప్రచారం చేస్తారు.

ప్రదేశాల స్థాయిలో ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాన్ని సాగించటానికి, స్త్రీ, శిశు సంక్షేమ కార్యకలాపాలను నిర్వహించటానికి కూడా యీ సమావేశం నిర్ణయించుకుంది. గ్రామీణ సంక్షేమ పథకాలను నిర్వహించటం కూడా యీ సమావేశ కార్యక్రమంలో ఉంది.

సాంఘిక సంక్షేమ కేంద్రాలను నెలకొల్పే బాధ్యతను సాంఘిక సంక్షేమ కేంద్రం భారత సేవక సమాజానికి అప్పగించాలని నిశ్చయించుకుంది. దక్షిణ దేశంలో హైదరాబాదు, మద్రాసు, మంగళూరు, త్రివేంద్రం, కాలికట్, త్రిచూర్‌లలో యీ కేంద్రాల స్థాపన జరుగుతుందని యీ సందర్భంలో తెలియపస్తోంది. బెంగుళూరులో స్థాపించిన కేంద్రం యీ మధ్యనే పని ప్రారంభించింది.

మరో 54 మంది ఆఫ్రికన్ స్త్రీల అరెస్టు

జొహన్స్‌బర్గు, అక్టోబర్ 23

గుర్తింపు పుస్తకాలను నిర్భయంగా జారీ చేస్తున్నందుకు నిరసనగా ప్రదర్శనలు జరిపినందున ఈరోజున ఇక్కడ మరో 54 మంది ఆఫ్రికన్ స్త్రీలు అరెస్టు చేయబడినారు.

అయినప్పటికీ ప్రదర్శనలు ఆగిపోయే అవకాశం లేదు. దక్షిణ ఫ్రికాలోని ప్రముఖ జాతీయ సంస్థ అయిన ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ గుర్తింపు పుస్తకాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపాలని స్త్రీలందరికీ విజ్ఞప్తి చేసినది.

సర్జన్ల మహా సభలు

భోపాల్, అక్టోబర్ 23

భారతీయ సర్జన్ల సంఘం 30 వ వార్షిక మహా సభలు డిసెంబర్ 27 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు విశాఖపట్టణంలో జరుగుతాయి.

ఈ మహా సభలను మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ ప్రారంభిస్తారు. అమృత్‌సర్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఎస్ ఆనంద్ అధ్యక్షత వహిస్తారు.

ఈ సందర్భంలో సంఘం తరఫున ఒక ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుంది.

జైజవహర్ నగరర్‌లో ప్రధాని నెహ్రూ విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవం జరిపినప్పుడు తీసిన ఛాయా చిత్రం.

వార ఫలాలు

26-10-1958 నుంచి 1-11-1958వరకు

టి. యస్. పి. శాస్త్రి

ధరలు: వెండి, బంగారాలు 27 వరకు పడుదుడుకుగా ఉండును. 28 నుంచి మంది. ప్రత్తి, నూలు తేజి. నూనెలు, వేరుశెనగపప్పు మంది. ధాన్యాలు, అపరాలు తేజి.

మేషం

(అశ్విని; భరణి; కృత్తిక 1)

ఈ వారంలో మీరు దైనందిన వ్యవహారాలలో జాగ్రత్తగా ప్రవర్తించాలి. మీకు సన్నిహితులుగా ఉండే వ్యక్తులు మీ పరోక్షంలో అనవసరమైన నిందలు మోపే ప్రయత్నాలు సాగిస్తారు. భాగస్తులు, అధికారస్తులతో సమయోచితంగా సంభాషించండి. కుటుంబ విషయాలు చికాకు కల్గించును. ఆదాయానికి మించిన ఖర్చులు జరగవచ్చు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉండదు. భార్యావర్గపు బంధువులతో విభేదాలు రావచ్చు. ప్రయాణాలు చేస్తారు. వృత్తివ్యాపారాలలో మార్పు, ఆలోచనలు జరుగును. ఉద్యోగంలో తృప్తి ఉండదు. 26 వస్తు ధననష్టం, ద్వేషభావాలు, కార్యాటంకం, 27, 28, 29 గౌరవం, తృప్తికరమైన కార్యాలు పెద్దల సహాయం, 30, 31 బద్ధకం, స్త్రీలతో కలహం, 1 కార్యసాధన, ధనప్రాప్తి, ఉత్సాహం.

వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2)

మీకు యీ వారంలో ఒక రకమైన ఉత్సాహం కనపడుతుంది. కొద్ది కాలంగా స్థంభించిన పనులు కార్యరూపం పొందడానికి తగిన అవకాశాలు ఏర్పడతాయి. వ్యవహార రంగం జయప్రదంగా ఉంటుంది. సంఘ వ్యవహారాలు అనుకూలించును. అత్యవసరమైన ప్రయాణాలు చేస్తారు. నూతన వ్యాపారాలు పనులు ప్రారంభించడానికి ప్రోత్సాహం దొరుకుతుంది. కుటుంబ విషయాలలో నిదానం చాలా అవసరం. మీ కాలం ఎంత అనుకూలంగా ఉన్నా ఆటంకాలు కల్గించే శత్రువులు లేకపోలేదు. ఆర్థికంగా అంత మేలుండదు. వృత్తి వ్యాపారాలలో మార్పులు, ఆలోచనలు చేస్తారు. ఉద్యోగం మామూలుగా గడిచి పోతుంది. 26 అపురూప వ్యక్తుల దర్శనం, సంతోషం, 27, 28, 29 వృథా ఆలోచనలు, తిప్పట, ధన వ్యయం, 30, 31 సంతోషం, పెద్దల సహాయం, 1 డబ్బు చిక్కులు విసుగుదల.

మిధునం

(మృగశిర 3, 4 ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3)

ఈవారంలో మీకు అనుమానాలు పెరుగుతవి రాబడిలో పెరుగుదల కనపడదు, పైగా స్వాతఖర్చులుకాక ఇతరులకోసంకూడా దుబారాఖర్చులుచేయవలసిఉంటుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి పిల్లలనుగురించి ఆందోళన పెరుగుతుంది. విద్యార్థులకు శుభవార్తలు వచ్చును. స్థిరాస్తికి సంబంధించి చిక్కులు సంభవం కుటుంబంలో ప్రవేశించవలసిన జనసంఖ్య పెరుగుతుంది. స్త్రీకుయ్యలేషణవంటి వ్యాపారాలలోదిగవద్దు. వృత్తివ్యాపారాలలో ప్రయత్నంగా కొన్ని మార్పులు వచ్చును. ఉద్యోగంలో స్థానచలనసూచనలున్నవి. 26 నుంచి 29 గౌరవం, సంఘకార్యాలు, విందులు, సంతోషం, 30, 31 డబ్బుఇబ్బందులు, చోరభీతి, 1 ధనప్రాప్తి, గొప్పవారిదర్శనం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతకాలం మిమ్మల్ని మీరు నమ్మలేరు. మీకుతెలియని శక్తి వెనుకనుంచి నడిపిస్తుంది. కొన్ని సంఘటనలు మీకు విపరీతమైన ఆశ్చర్యాన్ని, భయాన్ని కలుగజేస్తాయి. అప్పుడప్పుడు విసుగుదల వైరాగ్యం కల్గుతుంటాయి మీ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండండి, బంధుమిత్రుల ప్రోత్సాహం లభిస్తుంది, సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి ప్రయాణాలవల్ల శ్రమకల్గుతుంది. స్థిరాస్తివల్ల డబ్బు ఖర్చు అవుతుంది. వృత్తి వ్యాపారాలు ఆశాంతి కల్గించును, ఉద్యోగంలోఉత్సాహం ఉంటుంది 26వివాదభయం, డబ్బు ఇబ్బందులు, అనుమానాలు, 27 నుంచి 31 కార్యజయం, ధనలాభం, అధికార్ల సహాయం, సంతోషం, 1వృథా ఖర్చులు అశాంతి.

సింహం

(మఘ; పుబ్బ; ఉత్తర 1)

మీరు ఈ వారంలో మనోబలంతో ఎటువంటి పనులైనా సాధించ కల్గుతారు. ఇతరుల వ్యవహారాలలో సహాయం చేసి గౌరవ మర్యాదలు సంపాదిస్తారు. ముఖ్యమైన పనుల నిమిత్తం ప్రయాణాలు చేస్తారు. పనుల తొందరల వల్ల ఆహార, నిద్రలు సకాలానికి అమరవు. కుటుంబ విషయాలు చికాకులు కల్గిస్తాయి. పిల్లల ఆరోగ్య క్షేమాలు ఆత్రుతగా యుండును. శుభ కార్య సందర్భాలలో ఆటంకాలు వస్తాయి. అధికార్లవంటి హోదాలో ఉన్నవారిని కలుసుకుంటారు. వృత్తి వ్యాపారాలు, తృప్తిని కల్గించును, ఉద్యోగం ఉత్సాహ వంతంగా జరుగుతుంది, 26 నుంచి 29 వరకు అసౌఖ్యం, మోసగింపబడుట విరోధాలు, ప్రయాణ నష్టం. 30, 31, 1 డబ్బు రాబడి, పెద్దల దర్శనం కార్య అనుకూలత, సంతోషం.

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2)

కాలం అనుకూలంగా ఉన్నా సుఖముండదు, చాలాకాలంనుంచి విడవడని సమస్యలు తీరి సంతోషం కల్గుతుంది. అయితే శ్రమ మాత్రం ఎక్కువగా ఉంటుంది, కలలు విశేషంగా వస్తూ ఉండును, కుటుంబ వ్యవహారాలు సుఖముగా జరిగిపోతవి ధనాదాయం వృద్ధి అవుతుంది. శక్తికి మించిన పనులు పైన వేసుకొని కష్టం లేకపోయినా కృషి చేస్తారు, ఇందువల్ల డబ్బు ఖర్చు అవుతుంది. దూరదేశం నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. వృత్తి వ్యాపారాలలో మంచి మార్పులు వస్తాయి, ఉద్యోగంలో బాధ్యతలు పెరుగును: 26 మృష్టాన్న భోజనం, దైవచింతన, సంఘ గౌరవం, 27నుంచి 31 ఆనారోగ్యం, అశాంతి, విరోధాలు అల్పుల సహవాసం, 1 కార్యజయం, ధనలాభం; వస్తువాహనప్రాప్తి, మిత్రులతో కాలక్షేపం.

తుల

(చిత్త 3, 4 స్వాతి, విశాఖ 1, 2, 3)

ఈ వారంలో మీకు మనశ్శాంతి ఉండదు. ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యం అంతగా బాగుండదు. జీర్ణకోశ సంబంధమైన సంతకల్గును, సయివంచకుల వల్ల చిక్కులు, శ్రమ వచ్చే సూచనలున్నవి. అకారణంగా వివాదాలు కూడా కలుగ వచ్చు. రాబడిలో తృప్తి ఉండదు. అనవసరమైన ఖర్చులు వచ్చి పడతాయి, అందు వల్ల ఋణం చేయవలసి వస్తుంది. దేవతా కార్యాలు, పెద్దల దర్శనం చేస్తారు. లౌకిక వ్యవహారాలలో పట్టుదలతో వ్యవహరించాలి. లేక పోతే మిమ్మల్ని లోంగదీయడానికి కొంత మంది ప్రయత్నిస్తారు. వృత్తి, వ్యాపారాలు మార్పు ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగంలో శ్రమ పెరుగుతుంది. 26 నుంచి 28 సంఘ గౌరవం, అపురూప వ్యక్తుల దర్శనం, శుభ వార్తలు, స్త్రీ సుఖం, 30, 31, 1 అశాంతి, మోసగింపబడుట, ఋణ బాధలు.

వృశ్చికం

(విశాఖ 4; అనూరాధ, జ్యేష్ఠ)

మీకు ఈ వారంలో నూతన మార్పులు వచ్చును. ఒక ప్రక్క అనుమానాలు మనోభీతి వేధిస్తున్నా, దైవానుకూలత వల్ల కార్యజయం కల్గుతుంది. డబ్బురాబడి ఉంటుంది. అయితే అందులకు తగిన ఖర్చులు సిద్ధంగా ఉంటాయి. కోర్టు కచ్చేరీ వ్యవహారాలు, చికాకుగా ఉంటాయి. కుటుంబంలో ఆరోగ్యం బాగుండదు శుభ కార్య విషయాలలో ముందుకు సాగడానికి ఆటంకాలు వస్తాయి. బాతృ బంధువర్గానికి ఉపకారం చేస్తారు. వృత్తి వ్యాపారాలలో నూతన ఆలోచనలు వస్తాయి. ఉద్యోగంలో అనుకూలత ఉంటుంది. 26 సంతానచింత. బద్ధకం, ఆందోళన 27 నుంచి 31 శుభ వార్త, ప్రయాణాలు, కుటుంబ సుఖం, సంతోషం, 1 వివాదాలు, కార్యాలస్యం, డబ్బు ఖర్చు, మోసగింపబడుట.

ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఇది మీకు యోగదాయకమైనకాలమే డబ్బురాబడి ఉంటుంది మీరుదయాధాక్షిణ్యాలకు పోయి ముందువెనుకలు ఆలోచించకుండా చేతిలో ఉన్న డబ్బు పొగొట్టుకొనేంతవరకు మీకు నిద్దర పట్టదు. కుటుంబ ఆరోగ్యంబాగుండదు. ఋణం చేయవలసి వస్తుంది, లౌకిక వ్యవహారాలలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. మీ నాలికను అదుపులో ఉంచుకుంటే విరోధాలు రావు. కోర్టు కచ్చేరీ పనులలో జయం లభిస్తుంది ఈ వారంలో దేవతాపుణ్య కార్యాలు నెరవేరును, అధికార్లవల్ల అభిమానంసంపాదిస్తారు: వృత్తివ్యాపారాలలో ఆశాజనకం పెరుగుతుంది. ఉద్యోగం ప్రోత్సాహకరంగా ఉంటుంది, 26 నుంచి 29 ఆశాంతి. కుటుంబ ఆనారోగ్యం, తిప్పట డబ్బు ఖర్చులు. నిష్ఠురాలు 30, 31, 1 శుభవార్తలు, గౌరవం, ధనలాభం, మనోల్లాసం, పెద్దల సహాయం.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం ధనిష్ఠ 1, 2)

ఈ వారం మీకు అనుకూలంగా గడిచిపోతుంది. రాబడి పెరుగుతుంది మీ ప్రయత్నాలకు లోగడ కల్గిన ఆటంకాలు తొలగి, కార్యరూపానికి వచ్చే అవకాశాలు ఏర్పడుతుంది. స్థిరాస్తి కొనడం, అమ్మడం లాభిస్తుంది. బంధువుల వ్యవహారాలలో మధ్యవర్తిగా పని చేస్తారు. గౌరవంకోసం డబ్బు ఖర్చుచేస్తారు. విలువగల వస్తువులు కొంటారు. పితృవర్గ బంధువులతో అనారోగ్యం కల్గుతుంది. సంఘ కార్యాలకు కాలం బాగుంది. మీ ఆరోగ్యం బాగుంటుంది, వృత్తి వ్యాపార సందర్భంగా ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగంలో అనుకూల మార్పులు వస్తాయి. 23 శుభవార్త, అపురూప దర్శనం, 27 నుంచి 31 వివాదాలు, తిప్పట, నిందలు డబ్బు ఇబ్బందులు, 1 వాహన సుఖం ధనప్రాప్తి, సౌఖ్యం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1 2, 3)

గతవారంకంటే ఈవారం కొంత అనుకూలంగానే ఉంటుంది. మీ మనోధైర్యం, దైవబలం మీ జీవితరంగంలో ఇంతవరకు సహాయంగానిలిచినది. అప్పుడప్పుడు విసుగుదలవల్ల నిష్ఠూరంగా మాట్లాడి విరోధాలు తెచ్చుకుంటారు. రావలసినడబ్బు చేతికందదు. ఖర్చులు తప్పవు సంఘస్వవ్యవహారాలు కొంత మేలుగా ఉండును. శత్రువులు మీకు అపకారం చేయకుండా జాగ్రత్తపడండి. బంధువిరోధంవస్తుంది స్థిరాస్తికొనడం, అమ్మడం లాభిస్తుంది. వృత్తివ్యాపారాలు అభివృద్ధిగాఉంటాయి. ఉద్యోగంలో పై మెట్టుకుపోయే అవకాశాలున్నవి. 26, అనారోగ్యం, అడ్డంకులు, మిత్రులతోఘర్షణ, 27, 28, 29 ప్రయాణాలు, శుభవార్త, అధికార్లసహాయం 30, 31, 1 అసౌఖ్యం, మోసపోవడం, అనుకోని నష్టకష్టాలు.

మీనం

(పూర్వాభాద్ర 4; ఉత్తరాభాద్ర; రేవతి)

మీకు ఈ వారంలో వచ్చే విశాఖలనుంచి మీ ధైర్యం మిమ్మల్ని కాపాడుతుంది ఇందుకు మీ అభిమానులు సహాయం చేస్తారు, ప్రతి విషయంలోను అప్పుడే పనులు అయిపోయేటట్టు కనపడుతుంది. ఆదాయంలో పెరుగుదల

(మిగతా 5వ పేజీలో)

ఇండోనీషియాలోని కోమింటాంగ్ చైనీస్ స్కూళ్లు ప్రభుత్వ స్వాధీనం

జకార్తా, అక్టోబర్ 24

ఇండోనీషియాలో దౌత్య సంబంధాలు లేని దేశానికి చెందిన వ్యక్తుల సంస్థలు నిర్వహిస్తున్న 47 పాఠశాలలను (వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య 17,250) మిలటరీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఇండోనీషియా కమ్యూనిస్టులైనగుర్తించినట్టి, నుక ఇండోనీషియాలో కోమింటాంగ్ చైనీస్‌ను పరాజ్యానికి చెందినవారుగా పరిగణించి, ఇండోనీషియా ప్రభుత్వంవారు నిర్వహిస్తున్న పాఠశాలలు, తదితర వ్యాపారసంస్థలను స్వాధీనం చేసుకుంటున్నది.

బ్యాంకులు కూడా

జకార్తా, అక్టోబర్ 23

ఇండోనీషియాలో ఉన్న కోమింటాంగ్ చైనీస్ బ్యాంకులన్నిటినీ ఇండోనీషియా ప్రభుత్వం నేడు స్వాధీనపరచుకున్నది.

ఈ బ్యాంకులలోని సొమ్మును, ప్రశాఖలను వశపరచుకున్నది.

ఇండోనీషియా సైన్యం జారీ చేసిన ఒక ఉత్తర్వులో ఒక సంవత్సరంక్రితం డచ్చి బ్యాంకులను ప్రభుత్వం వశపరచుకున్నప్పుడు వాటి నిర్వహణకై ఏర్పాటు చేయబడిన సంస్థే ఈబ్యాంకులనుకూడా నిర్వహిస్తుందని తెలుపబడినది

ఇండోనీషియా ప్రభుత్వం దేశంలోని కోమింటాంగ్ చైనీస్ పాఠశాలలను వ్యాపార సంస్థలను ఇంతకు ముందే స్వాధీనపరచుకున్నది.

ఇనుము మీద ఇండియా కు కెనడా గోధుమలు

ఒట్టావా, అక్టోబరు 22

8,800,000 డాలర్ల విలువగల కెనడా గోధుమలను భారతదేశం వస్తువులు కొనుక్కొనే విషయంలో "ఇరిగిన ఒడంబడిక" కెనడా పరతమీద ఇనుము తీసుకు వస్తామని ఇండియా హైకమీషనర్, సి. యస్. వెంకటాచారీలు నేడు ఒప్పందం చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం ఇలా ఋణం తీసుకోవటం యిదివరకు డోమినియన్ యిచ్చిన మొత్తం ఋణం 88,000,000 డాలర్లు.

గత ఫిబ్రవరిమాసంలో చేసుకున్న ఒప్పందిక ప్రకారం పొందవలసిన 25,000,000 డాలర్ల ఋణంలోనూ 24,200,000 డాలర్లు అదివరకే తీసుకోవటమయింది

ఈ ఋణం యీవత్సరం 7 యేళ్ళమీద 7 వాయిదాలుగా ప్రతియేడూ తీర్చుకునే యేర్పాటుజరిగింది 1961 డిసెంబరు 31వ తేదీన దానికిసంబంధించిన మొదటి వాయిదా మొత్తాన్ని భారతదేశం చెల్లించవలసివుంది. ఈఋణం యిచ్చి నందుకుగాను కెనడా మాటకి 4 1/4 వొన్నున వడ్డీ పడుతుంది. అవడ్డీ ఏయేటికాయేడు జమకడుతూ ఉండాలి. అవడ్డీ 1959 డిసెంబరు 31 వ తేదీనుంచి లెక్కకట్టబడుతుంది.

లెబనాన్‌లోని అమెరికన్ దళాలు మరో వెయ్యి మంది నిష్క్రమణ

బీరూట్, అక్టోబర్ 24

లెబనాన్‌లోని అమెరికన్ దళాలలో మరో 1000 నేల 1500 మంది సైనికులు నేటి ఉదయం బీరూట్ నుంచి బైల్దేరి ఒక యుద్ధ నౌకలో ఎక్కినట్టు తెలుస్తున్నది. నౌక వచ్చే 24 గంటలలో బైల్దేరుతుందట. దీనిలో లెబనాన్‌లోని అమెరికన్ దళాలలో (జూలైనాటికి 14,800 మంది) సాలుపు భాగం వెళ్ళిపోయినట్టే

చేనేత వస్త్రాభిమానులకు శుభవార్త!

మా వస్త్ర విక్రయశాల ప్రారంభోత్సవం

నెం 4-2-276 సుల్తాన్‌బజార్ (హైదరాబాదు)లో దిల్‌షాద్ సినిమా ఎదురుగా సోమవారము ది 27-10-1958 ఉదయం 11 గం-12 నిముషములకు జరుపబడును.

అధ్యక్షులు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార, గృహ నిర్మాణ శాఖామాత్యులు గౌ॥ శ్రీ మెహదీ నవాజ్ జంగ్

ప్రారంభకులు: మత, ధర్మాదాయ, అటవీ శాఖల మంత్రి గౌ॥ శ్రీ అనగాని భగవంతరావు ఎం.ఏ.ఎల్.ఎల్.బి

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘము
విజయవాడ

మాఇతర విక్రయశాలలు:-స్టేషన్ రోడ్డు, కింగ్స్‌వే, జనరల్ బజార్, సికింద్రాబాద్-సికింద్రాబాద్ ఎగ్జిబిషన్

(P A)

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహు శ్రేష్ఠమైన

ఉక్కు ఫర్నిచరు

ఆల్విన్

కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన

టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన

ధరలకు దొరుకును

పూర్తి వివరాలకు:

హైద్రాబాద్ ఆల్విన్ మెటల్‌వర్క్స్ లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16.

నైతు సోదరుల కొత్త మంచి అవకాశము!

పశువుల అంగడిని ప్రోత్సహించండి!!

ప్రతి ఆదివారం రోజున

పశువుల అంగడి

ఈ అంగడి ప్రతి ఆదివారము నర్సంపేటలో (సాఖాల చెరువుకు పోవురోడ్డు) పిడబ్ల్యుడి ఆఫీసు సూచన ఉన్న స్థలములో జరుగును.

అవసరమగువారు అన్ని వస్తువులను కొనుటకు, అమ్ముటకు ఇందు సౌకర్యము కల్పించినాము కాబట్టి మాకు యీ అంగడిలో పాల్గొని, జయప్రదముగా కొనసాగుటట్లు చేయగలరని ఆశించుచున్నాము

గ్రామ పంచాయితీ కమిటీ నర్సంపేట, తా॥ పాఖాల.

6 వ దిగ్విజయ సంయుక్త వారం

మినర్వా మూవీటోన్ వారి

జైలర్

మహారాణీ మాడి, కామినీకాశీల్, అభిభట్టాచార్య, గిరిజాదేవి, డెయిసీ ఇరాని, ప్రతిమాదేవి

ప్యాలెస్ హైదరాబాద్ | రమణ్ హైదరాబాద్ | అజంతా సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) — సెలెక్ట్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్ —

ఆంధ్రజనత

సోమవారం, అక్టోబర్ 27, 1958

హైదరాబాద్

ఎ

4 5 4 మీ (740 అలోపై)

ఉ॥ 6-30 సుప్రభాతం, భక్తిగీతము వరణ 6-4 [illegible] 7-00 హైదరాబాద్ బి వలె 15 ఎం॥ తె॥ రావు: వీణ (హిందూస్థానీ సంగీతము) 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (జూనియర్ తరగతి) 9-00 హైదరాబాద్ బి వలె 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె 1 30 శంకరరావు: సితార్ 1-50 హైదరాబాద్ బి వలె 2-00 శాస్త్రీయ వాద్యము: నిలయవిద్యాసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 పాఠశాలకు (ఉర్దూ) 2 50 క్లారినెట్: నిలయవిద్యాసుడు 3-00 హైదరాబాద్ ఎ వలె 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రసారములు 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 వినోద కార్యక్రమము (హిందీ) 7-00 హైదరాబాద్ బి వలె 7-15 భక్తిగీతం: వినోద కార్యక్రమము (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె 9-15 ఉర్దూలో వార్తలు 9 30 హిందూస్థానీ సంగీత గోష్ఠి 10-10 ఎం॥ తె॥ రావు: వీణ హిందూస్థానీ సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42 (2 మీటర్లు (7140 కిలోపై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగున వార్తలు 7-15 హైదరాబాద్ బి వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 30 86 మీ (9 20 కిలోపై) 12-30 సి. భువనేశ్వరి 1-00 శుభోదయం 1-30 హైదరాబాద్ ఎ వలె

(మిగతా 5వ పేజీలో)

సరఫరాయియము మేనేజింగ్ డైరెక్టర్ (చీఫ్ ఏజంటు)

ది ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్

హైదరాబాద్

శ్రీ ఆర్. శేషగిరిరావుగారు

ఇట్లు వ్రాయుచున్నారు:

నేను నాభార్య కొరకు కంటి శస్త్రచికిత్సలు చేయించు అవసరము కలిగినది. డాక్టరుగారి మీద్యాద మరియు అనుభవము నన్ను ముగ్ధుని చేసినది. నేను వారి కార్యాలయము చూడగా వారి రికత మూర్తీభవించి, అధునాతన యంత్రసామగ్రి అమర్చి అన్ని సౌకర్యములచే నొప్పుమండెను. వారిషోరూం "జనతాఆప్టిక్స్" నిజాంషాహీరోడ్డున హైదరాబాదు, సికింద్రాబాదులలో తనకుతానే సాటియనునట్లు కలదు. ప్రత్యేకముగా స్త్రీలకు మంచి సౌకర్యము అనుభవజ్ఞుడైన డాక్టరుగారు తన నైపుణ్యతవల్ల ఏ ఏ వస్తువులు ఏ ప్రకారము అమర్చవలెనో ఆయా తరగతుల ప్రకారము విభజించినందున అవసరము గలవారలకు చాలా సౌఖ్యము కలిగెను (సం) 12-2-57

మీరుకూడా మీ కంటిపరీక్ష చేయించుకొని అద్దములు తీసికొనుటకు దేశ ప్రఖ్యాత కంటి పరీక్ష నిపుణుని సేవలు అందుకొనండి, మేనేజర్, హెడ్డాఫీస్:

జనతా ఆప్టిక్స్
నిజాంషాహీరోడ్
ఫోన్ నెం. 5141,

బ్రాంచి:

పురాతన షోరూం
సుల్తాన్‌బజార్, ఫోన్ నెం. 5277ను కూడా జ్ఞాపకముంచుకోండి.

వ్యవసాయ రంగ పునర్నిర్మాణ సమస్య పరిశీలనకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

చైనా కమ్యూనిస్టులు తమ లక్ష్యాన్ని సాధించ లేరు

డుల్లెస్ ఉద్ఘాటన

వాషింగ్టన్, అక్టోబరు 24

సైనిక యత్నాల ద్వారా గాని, లేదా పోని దుష్ప్రచారం ద్వారా గాని, చైనా కమ్యూనిస్టులు తమ లక్ష్యాన్ని సాధించలేరని ఐసెన్‌హోవర్‌తో సమావేశాల అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి డుల్లెస్ నేడు అన్నాడు.

ఫార్మోసాలో మూడు రోజులపాటు చాంగ్ కై షేక్‌తో సంభాషణలు జరిపి, డుల్లెస్ నిన్న రాత్రి ఇక్కడికి తిరిగివచ్చారు తిరిగిరాగానే ఐసెన్‌హోవర్‌ను కలుసుకొని చాంగ్ కై షేక్‌తో తాను ఏం మాట్లాడినదీ ఆయనకు తెలియజేశారు.

కొల్లేరు గ్రామాలకు సౌకర్యాలు

తాడేపల్లిగూడెం, అక్టోబరు 18

పశ్చిమ గోదావరిజిల్లా ప్లానింగ్ సలహాకమిటీ సమావేశం అక్టోబరు 17వ తేదీన జరిగింది. కలెక్టరు శ్రీ కె. ఎస్. ప్రకాశరావుగారు అధ్యక్షత వహించారు.

తాడేపల్లిగూడెంతాలూకా, కొల్లేరు సరస్సుప్రాంత గ్రామాలలో హరిజన హాస్టెలును ప్రారంభించాలని కమిటీ ప్రార్థించబడిందని రాష్ట్ర ఆరోగ్య శాఖ సభ్యులు శ్రీ వరప్రసాదమూర్తి రాజుగారు గతరాత్రి తెలిపారు చినమిండి కొలను, తోకలపల్లి, తైవేపల్లి, ఆముదాలపల్లి, పెదమిండకొలను గ్రామాలలో పైలట్ గృహనిర్మాణ పథకాన్ని గురించికూడా సలహాకమిటీ చర్చించింది.

శ్రీ పి. ఆర్. పి. కె. రంగారావు (దోమ్మేరు) మరణించడంవల్ల ఖాళీఐన స్థానానికి శ్రీ బుల్లి తిరుపతి రాయుడుగారు ఎన్నికైనారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ఎగువసభలో జిల్లా ప్రతినిధులనందరినీ సభవారు సభ్యులుగా కోఆప్టు చేసుకున్నారు.

శ్రీ గోకరాజు సుబ్బరాజు గారికి సన్మానం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 18

ఆంధ్రప్రదేశ్ ఎగువసభ డెప్యూటీ ఛైర్మెన్‌ను డాక్టర్ గోకరాజు సుబ్బారాజుగారికి ఇక్కడికి 14 మైళ్ళ దూరంలోఉన్న గణపవరంలో నిన్న సన్మానం జరిగింది.

ఈసందర్భంగా జరిగిన సభలో గోదావరి జిల్లాలను వ్యవసాయాభివృద్ధికి వినియోగించు కొనవలసిన ఆవశ్యకతను గూర్చి, భవళేశ్వరం ఆనకట్ట పటిష్టతను ఎత్తు చేయవలసిన ఆవశ్యకతను గూర్చి, వరద నివారణ చర్యలను అమలు పరచి పంచ వర్ష ప్రణాళికను విజయవంతం చేయవలసిన ఆవశ్యకతను గూర్చి ప్రసంగాలు జరిగాయి. ఎగువ సభ సభ్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు గారు, శ్రీ తుమ్మల పల్లి వీరభద్రరావు గారు, శ్రీమతి దోణంరాజు లక్ష్మీకాయమ్మ గారున్నూ, శ్రీయుతులు కలిదిండి గంగరాజు, చింతలపాటి లక్ష్మీరాజు మొదలైన వారు ప్రసంగాలు చేశారు.

గణపవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ మతి గోకరాజు వెంకాయమ్మ గారు డాక్టర్ సుబ్బరాజుగారికి స్వాగతం చెప్పారు. పంచాయతీ బోర్డు ప్రధాన భగవన్ రాజుగారు, దేవాలయ ధర్మకర్తల బోర్డు ప్రధాన సంధ్యాల సూర్యనారాయణ రాజు గారు, మండల కాంగ్రెస్‌కమిటీ ప్రధాన శ్రీ ముప్పనేని వేణుగోపాలరావు గారు, శ్రీ సమాజం ప్రధాన శ్రీమతి మంత్రి ప్రగడ వీరలక్ష్మమ్మ గారు డాక్టర్ సుబ్బరాజుగారికి స్వాగత ప్రసంగాలు సమర్పించారు.

శ్రీ సంధ్యాల సూర్యనారాయణ రాజుగారు, డాక్టర్ గోకరాజు సుబ్బారాజుగారి గౌరవార్థం అల్పాహార విందు చేశారు.

గినీ ప్రతినిధులతో ఘనా ప్రధాని సంభాషణలు

ఉభయదేశాలమధ్య స్నేహ సంబంధాలు పెంపొందించుకోవటానికి కృషి

అక్రా, అక్టోబర్ 24

స్నేహసంబంధాలను నెలకొల్పుకొనటానికిగాను గినీనుంచి వచ్చిన ప్రతినిధి వర్గ సభ్యులతో ఘనా ప్రధాని డాక్టర్ క్వమే న్‌క్రూమా నేడు ఇక్కడ లాంఛనంగా సంభాషణలు ప్రారంభించారు. డిగాల్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఓటువేసి గినీ ఇటీవలే స్వాతంత్ర్యాన్ని సాధించుకొన్న విషయం పాఠకులకు విదితమే.

చర్చలలో ఉభయదేశాలకు సంబంధించిన విషయాలన్నీ సమీక్షించబడి సోదరపూర్వకంగా ఒక ఒప్పందానికి వచ్చామని ప్రధాని సలహాదారుడు జార్జి ఫ్రెడ్ మోర్ తర్వాత అన్నాడు.

మండల కమిటీలను పటిష్టం చెస్తే విప్లవాత్మకమైన మార్పులు

ప్రముఖ కాంగ్రెసు సేవకుడు డాక్టర్ దేవర్ ఉద్ఘాటన

హైదరాబాద్, అక్టోబర్ 25

మండల కమిటీలను పటిష్టం చేసి పని చేయించటం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సమతారోద్యమాన్ని, నిన్న తరహా పరిశ్రమలను వృద్ధిపరిచి అక్కడ విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావచ్చు నని ప్రముఖ కాంగ్రెస్ సాంఘిక సేవకుడు డాక్టర్ సి ఎమ్ దేవర్ నేడు ఇక్కడ అన్నారు.

పటిష్టమైన పునాదిపై దేశం అంతటా మండల కమిటీలను నిర్మించటానికి గాను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నియమించిన సంఘంలో (మొత్తం సభ్యులు నలుగురు) డాక్టర్ దేవర్ ఒక సభ్యుడు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు జరిపిన పదయాత్ర మూలంగా కాంగ్రెస్ కార్యకర్తలలోను, ప్రజలలోను ఒక కొత్త చైతన్యం ఉద్భవించినదని డాక్టర్ దేవర్ అన్నారు. నేతాజీ వెనుక 'ఢిల్లీ చలో' అన్ననినాదం ఇస్తే ఢేబర్ ఈనాడు 'దేహాత్ చలో' అన్న నినాదాన్నిచ్చారు. ఈ నినాదం ప్రజల హృదయాలను జయించి వారిలో నూతోత్సాహాన్ని రేకెత్తిస్తున్నదని ఆయన అన్నారు. పదయాత్రవల్ల మండల కమిటీలు చురుకుగా పనిచేయటానికి కూడా ఆస్కారం ఏర్పడిందని ఆయన అన్నారు.

ప్రజలలో స్వయం సహాయభావాన్ని పురికొల్పి వారిని సమీకరించటం మండల కమిటీల ప్రధానలక్ష్యం. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ఎ ఐ.సి.సి సమావేశంలో "కాంగ్రెస్ నిర్మాణానికి సంబంధించి" ప్రవేశపెట్టబడిన తీర్మానంలో మండల కమిటీల ప్రాధాన్యత గుర్తించబడినది. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించి ప్రజలలో స్వయం సహాయ భావాన్ని సమిష్టి క్షేమంకోసం అంతకాలపని పని చేయాలన్న లక్షణాన్ని పెంపొందించటానికి కృషిచేయాలని శ్రీ దేవర్ అన్నారు.

11 వ తరగతి విద్యార్థుల తొలగింపు

కల్వకుర్తి విద్యార్థుల ఆందోళన

కల్వకుర్తి, అక్టోబరు 24

కల్వకుర్తి హైస్కూల్‌లోని 11 వ తరగతి విద్యార్థులు (1959 మార్చిలో హెచ్. ఎస్. సి. పరీక్షలకు కూర్చోబోతున్నవారు) సెలక్షన్ రుసుము చెల్లించటానికి నిరాకరించి నందున ఈ నెల 16 వ తారీఖున పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ ముసలయ్య గారు 61 మంది విద్యార్థులను పాఠశాల నుంచి తొలగించినారు. స్థానిక విద్యాధికారి సంఘ కార్యవర్గంవారు తెలుపుతున్న సమాచారాన్ని బట్టి హెచ్. ఎస్. సి. పరీక్షలకు వెళ్ళనివ్వకుండా 20 మంది విద్యార్థులను నిలిపివేయటానికి హెడ్ మాస్టర్ నిర్ణయించుకొన్నట్టుముందుగా తెలియటంవల్లనే విద్యార్థులు సెలక్షన్ రుసుము కట్టటానికి నిరాకరించినట్టు తెలుస్తున్నది. పాఠశాలనుంచి విద్యార్థులను తొలగించినందుకు హెడ్మాస్టర్ చర్యను ఖండిస్తూ విద్యార్థి సంఘ కార్యవర్గంవారు విద్యాశాఖ డైరెక్టర్ గారికి విజ్ఞాపన పత్రాలు పంపుకున్నారట సెలక్షన్ పరీక్షను ఆపివేసి విద్యార్థులను తిరిగి తీసుకోవాలనీ, జరగనియెడల దశరా సెలవుల అనంతరం పాఠశాలలోని మొత్తం 400 మంది విద్యార్థులను సమ్మె చేయటానికి సిద్ధపరుచుకున్నట్టు తెలుస్తున్నది.

వారఫలాలు

(4వ పేజీ తరువాయి)

ఉండదు అనవసరంగా నిందలు వచ్చే సూచనలున్నవి స్పెక్యులేషన్ వంటి వ్యాపారాలకు దూరంగా ఉండండి స్థిరాస్తివల్ల నష్టం, చికాకులు కలుగుకోర్టు వ్యవహారాలు ప్రతికూలించుచున్నవి భయం తలుగుతుంది. వృత్తివ్యాపారాలు మందంగా ఉంటాయి. ఉద్యోగంలో మాటపడవలసి ఉంటుంది. 26 మిత్రిగోష్ఠి, వినోదాలు, 27, 28, 29 కుటుంబ చికాకులు, అశాంతి. దబ్బు ఖర్చు. 30, 31 అనుకూల జాబులు. విందులు, కార్యజయం. 1 విరోధాలు, అనారోగ్యం, మనోభీతి.

ఏ. ఐ. సి. సి. రహస్య సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 25

భూసంస్కరణలపై నేటి ఉదయం ఎ. ఐ. సి. సి. రహస్య సమావేశంలో దాదాపు నాలుగున్నర గంటలపాటు తీవ్రమైన వాదోపవాదాల అనంతరం వ్యవసాయరంగాన్ని పునర్ నిర్మించటానికి సంబంధించిన సమస్యను సమగ్రంగా పరిశీలించి అవసరమైన సిఫార్సులు చేయటానికిగాను ఒక కమిటీని నియమించాలన్న విషయంపై సభ్యులంతా స్థూలంగా ఒక అంగీకారాన్ని వెల్లడించినట్టు తెలుస్తున్నది.

మద్రాస్ అధిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టిన ప్రతిపాదన ప్రకారం మొత్తం 15 మంది సభ్యులతో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ ఆ కమిటీని నియమించవలసి ఉంటుంది. కమిటీ రిపోర్టు వచ్చేజనవరిలో నాగపూర్‌లో జరుగనున్న కాంగ్రెస్ మహాసభలకు వెళ్ళే ప్రతిపత్రములు పరిశీలించటానికి వీలుగా తగిన సమయంలో అందజేయబడాలి కమిటీ సిఫార్సుల దృష్ట్యా నాగపూర్ సభలలో అప్పుడు ఒక సమగ్రమైన తీర్మానం ప్రవేశపెట్టబడుతుంది.

నేటిఉదయం జరిగిన సమావేశంలో భూకమతాలకు పరిమితిని విధించే విషయంపై తీవ్రమైన బేదాభిప్రాయాలు వెల్లడించబడినట్టు తెలుస్తున్నది. చిన్న చిన్న కమతాలు కలిగినదేశంలో అటువంటి పరిమితిని విధించినట్లయితే వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుందనికొందరు వాదించారట

సహకారోద్యమంపై నెహ్రూ తీవ్రవిమర్శ

చర్చలో కొద్ది సేపు జోక్యం చేసుకొన్న శ్రీ నెహ్రూ సహకారోద్యమం ప్రస్తుతం నిర్వహించబడుతున్న విధానాన్ని గూర్చి తీవ్రంగా విమర్శించినట్టు తెలుస్తున్నది. సహకారోద్యమం ప్రస్తుతం అధికార్లతో నిండిపోయిందనీ, ప్రస్తుత సహకార చట్టాలను సవరించనైనా సవరించాలి, లేదా వాటిని పూర్తిగా రద్దుచేయాలనీ ఆయన అన్నారట. సహకారోద్యమంలో గ్రామీణ ప్రజలు పాల్గొనేటట్టు చేయటానికి ఇదిఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

చర్చలలో పాల్గొనవారిలో కేంద్ర పౌరసరాల మంత్రి శ్రీ జి. ఎల్. నందా ఆహార మంత్రి ఎ పి. జైన్ మొదలైనవారు ఉన్నారు.

కేరళలో పోరంబోకు భూముల పంపకం

నవంబర్ 1వ తేదీనుంచి

త్రివేండ్రమ్, అక్టోబర్ 24

ప్రభుత్వ పోరంబోకు భూములను భూమిలేనివారికి పంచిపెట్టటానికి సంబంధించి కేరళ ప్రభుత్వం రూపొందించిన పథకానికి వచ్చే నవంబర్ 1వ తేదీ (రాష్ట్రావతరణ దినోత్సవంనాడు ప్రారంభోత్సవం జరుగుతుందని తెలుస్తున్నది.

భూముల పంపకానికి చిహ్నంగా ఆ రోజున రాజధాని త్రివేండ్రమ్‌లోను వివిధ తాలూకా కేంద్రాలలోను ఉత్సవాలు జరుగుతాయట.

ప్రభుత్వ అధీనంలో ఉన్న పోరంబోకులు దాదాపు 7 లక్షల ఎకరాల వరకు ఉన్నవి. వీటిలో ప్రతి గ్రామంలోను సూమారు 25 సెంటుల భూమి ముందు ముందు ప్రభుత్వం లేక ప్రజల అవసరాల నిమిత్తమై మిగులుతాయట.

భూముల పంపకానికి సంబంధించి గెజెట్‌లో ప్రకటించబడిన నిబంధనల ప్రకారం ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయం నిమిత్తం గానీ, లేదా ప్రభుత్వం ఉన్న రిజిస్ట్రేషన్ కమతాలను అనుభవించటానికి గాని ఒక్కొక్క కుటుంబానికి ఇంత చొప్పున రిజిస్టర్ చేయించి ఇస్తారు.

వ్యవసాయం నిమిత్తమై ఒక విడి కుటుంబానికి ఇచ్చే భూమి పల్లపు ప్రాంతాలలో అయితే ఒక ఎకరం తడి భూమి, మూడు ఎకరాల మెట్టభూమి పర్వత ప్రాంతాలలో అయితే రెండు ఎకరాల తడి భూమి, అయిదు ఎకరాల మెట్ట భూమిని మించి ఉండదు.

ఇళ్ళస్థలాల క్రింద పట్టణ ప్రాంతాలలో అయితే అయిదు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో అయితే పదిసెంట్లభూమి ఇస్తారు.

ఇలా పంచిపెట్టబడిన భూములకై వారసత్వ హక్కు ఉంటుందిగాని రిజిస్ట్రేషనైన పిదప వీళ్ళపంకు దానిని ఇతరులకు ఇవ్వకూడదు.

భూమి పంచిపెట్టబడిన మనిషి రిజిస్ట్రేషన్ మయంలో మెట్టభూమి అయితే ఎకరానికి 10 రూపాయలచొప్పున, తడి భూమి అయితే ఎకరానికి 50 రూపాయల చొప్పున చెల్లించాలి.

ప్రతిగ్రామంలోను పంపకానికి మిగిలిపోయే భూమిలో సూమారు 25 సెంటులు హరిజనుల నిమిత్తమై కేటాయించబడుతుంది.

నేటి ఎ. ఐ. సి. సి. కార్యక్రమం

ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం.

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గాంధీ భవనంలో ఏ ఐ.సి.సి. రహస్య సమావేశం. (పత్రికా విలేఖరులకు, ప్రేక్షకులకు ప్రవేశం ఉండదు)

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు "ప్రకాశం నగర్"లో ఏ ఐ.సి.సి. సమావేశం.

రాత్రి 9-30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమం.

నగరంలో నేడు

సాయంత్రం 5-30 గంటలకు దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్ నాంపల్లి వ్యాయామ కళాశాలకు శంకుస్థాపన చేస్తారు. రాష్ట్ర సహకార శాఖా మంత్రి నవాబ్ మెహదీనవాజ్ జంగ్ అధ్యక్షత వహిస్తారు.

o o o

సాయంత్రం 5 గంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో (సుల్తాన్ బజార్) విశ్వనాథ సాహిత్య సమితి వసంత అధ్యక్షులు శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం, ఉపన్యాసకులు శ్రీయుతులు సంగిశెట్టి శ్రీనివాస్, జువ్వాడి, గౌతమరావు, కోణంగి శ్రీరామ అప్పారావు.

o o o

సాయంత్రం 6-30 గంటలకు హిందీ భవన్‌లో హైదరాబాద్ హిందీ ప్రచార సభవారు దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్‌కు సన్మానం జరుపుతారు.

కాశ్మీర్ కుట్ర కేసు

కోర్టులో షేక్ అబ్దుల్లాను హాజరు పరిచిన వైనం

జమ్మూ, అక్టోబరు 24

కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లాను నేడు స్పెషల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. కె హాక్ కోర్టులో హాజరుపరిచారు.

జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వాధినేతల ద్రోహంచేయటానికి ప్రయత్నించారని షేక్ అబ్దుల్లాపై నేరారోపణ చేయబడినది.

స్పెషల్ డివిజనల్ ఫ్రంట్ వ్యవస్థాపకుడు మాజీ మంత్రి అయిన మీర్జా అఫ్జల్ బేగ్ మరో 29 మంది ముద్దాయిలతో షేక్ అబ్దుల్లాపై విచారణ జరుపుతున్నారు.

నేడు కోర్టులో 15 మంది ముద్దాయిలు మాత్రమే హాజరైనారు

విచారణ నిమిత్తం షేక్ అబ్దుల్లాను బడ్‌సబ్ జైలు నుండి కారులో తీసుకువచ్చారు గత ఏప్రిల్‌లో అరెస్టు అయినప్పటి నుంచి షేక్ అబ్దుల్లాను బడ్‌సబ్ జైలులో నిర్బంధించారు.

చాక్‌లెట్ రంగులో ఉన్న కుర్తా పైజామా, చిన్న కోటు వేసుకొని వచ్చిన షేక్ అబ్దుల్లా కోర్టులో పరిచయస్తులను చిరునవ్వులతో పలకరించారు

జర్నలిస్టుల వేతనాల సంఘం

న్యూఢిల్లీ, అక్టోబరు 25

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలను నిర్ణయించటానికి సంబంధించి భారత ప్రభుత్వం నియమించిన వేతనాల సంఘం అక్టోబరు 27 నుంచి 30 వ తేదీ వరకు మద్రాసులో సమావేశ మౌతున్నది. తర్వాత సమావేశం నవంబరు 1 నుంచి 4వ తేదీవరకు బొంబాయిలో జరుగుతుంది.

మీర్జా ప్రభృతులతో అమెరికా రక్షణశాఖ కార్యదర్శి చర్చలు

సైనిక సహాయాన్ని సమీక్షించారట

కరాచీ, అక్టోబర్ 25

అమెరికా రక్షణశాఖ కార్యదర్శి నీల్ మెకెల్‌రాయ్ ఈరోజున అధ్యక్షుడు మీర్జాను, సైనిక పరిపాలకుడు జనరల్ అయూబ్‌ఖాన్‌ను విడివిడిగా కలుసుకొని వారితో సంభాషణలు జరిపారు. అధికారికంగా అయితే ఈ సంభాషణలకు పాక్ ప్రభుత్వానికి అమెరికా చేసిన సైనిక సహాయం సమీక్ష అని పేరు పెట్టబడినది.

పాకిస్తాన్ నాయకులలో అధిక సహాయాన్నిగూర్చి చర్చించబోతున్నానని శ్రీ మెకెల్‌రాయ్ నిన్నటి దినం ఇక్కడ విలేఖరులతో అన్నాడు పెషావర్‌లోని సైనిక శిబిరాలను పరిశీలించటానికి గాను మెకెల్‌రాయ్ రేపు అక్కడికి వెళుతున్నాడు

విజయవాడ శివానంద పరిశ్రమలు మంత్రి శ్రీ భగవంతరావు గారి తనిఖీ

విజయవాడ, అక్టోబరు 20

కుటీర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు అక్టోబరు 11 వ తేదీఉదయం విజయవాడలోని శివానంద పరిశ్రమలను దర్శించారు మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్య, రాజ్యసభాసభ్యుడు శ్రీ వి. సి. కేశవరావ్, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎమ్ మోలాగారల వారితోఉన్నారు. అందరూ శాఖాగారాన్ని దర్శించారు. పుష్పమాలాలంకృతులైన తరువాత మంత్రి ప్రతిదిన్న యంత్రంవద్దకూ వెళ్ళి శివానంద ఇండస్ట్రీస్‌లో జరుగుతున్న పనిని తనిఖీ చేశారు. పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరు మంత్రికి అచ్చట జరుగుతున్న పనిని వివరంగాతెలిపారు. పనిబాగా జరుగుతున్నందుకు మంత్రిచాలా సంతోషించారు. ఆసేరకాల పరుపులు ఈ కర్మాగారంలో తయారవుతున్నది.

మంత్రిగారి వార్తాంతెనిటివిందు జరిగింది

ఆకాశవాణి

(4వ పేజీ తరువాయి)

7-50 తెలుగున వార్తలు 8-10 లలిత సంగీత్ 8-30 ఎమ్. వి. రమణమూర్తి 8.50 హైదరాబాద్ ఎ వరకె 8 00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 8-30 సూర్యప్రభ : వయొలిన్ 8-45 ఉన్నత పాఠశాలలకు 4-15 వాతావరణం. ప్రసార సమాప్తి.

60.14 మీ (4938 కిలోసై)

సా॥6-00 హైదరాబాద్ ఎవరకె 6-01 సాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ, మహిళా సేవ్యము: ప్రసంగము, ఆంధ్రదేశములో రైతు పూర్వచరిత్ర: ప్రసంగము, ప్రకటనలు, ధరలు వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-30 ప్రాచీన కావ్యాలలో ఉదాత్తపాత్రత్వము 7-40 శ్రోతల కోరికలకు జవాబులు 7-45 వింజమూరి వరదరాజ అయ్యంగార్ 8.00 ఆంగ్లమున వార్తలు 8-15 వి పరళ. లలిత సంగీత్ 9-30 హైదరాబాద్ ఎ వరకె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మి (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసారవిశేషాలు 6-40 భక్తిరంజని: త్యాగరాజకీర్తనలు 7-00 తెలుగున వార్తలు 7-15 ఎమ్. జె. రావు: వీణ 7-45 సంగీతశిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 మహిళాసమాజం 1-30 గజానన్ రావ్ జోషీ: వయొలిన్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 ప్రసారసమాప్తి

మ॥ 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 డి, సూర్యప్రభ : వయొలిన్ 3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 సాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-14 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రాచీన కావ్యాలలో ఉదాత్తపాత్రత్వము 7-40 విరామ సంగీతము 7-45 వింజమూరి వరదరాజ అయ్యంగార్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 వి పరళ. అలెక్స్ ఎల్ మూర్: ప్రసంగము 9-30 ఫిల్మ్‌గీతాలు 9-45 శాస్త్రీయసంగీతము 10-00 డి, సూర్యప్రభ : వయొలిన్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

దరఖాస్తులు

కొత్తూరు పీక్ స్కూల్ గుప్త

సమాచారం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 42555

శనివారం 25-10-1958

సన్నబియ్యం	65-0-0	78-0-0
దొడ్డు బి॥	56-0-0	58-0-0
బి॥ అక్కుక్లు	60-0-0	62-8-0
19 వ నెంబరు	59-0-0	62-0-0
గోల్డు బియ్యము	51-0-0	58-0-0
24 నెంబరు బి॥	67-0-0	69-0-0
కుసుమ బి॥	68-0-0	—
ఢిల్లీలోగాలు బి॥	64-0-0	65 0-0
కె 12 బియ్యం	64 0-0	65 0-0
ఎస్-కె-కె	65-0-0	66-0-0
జొన్నలు-తెల్లని	41-0-0	48-0-0
,, చట్టి	41-8-0	—
,, పచ్చని	84-0-0	85 0-0
పసుపు	59-0-0	65-0-0
కందులు	70-0-0	75-0-0
ఎర్రకందులు చి॥	69-0-0	70-0-0
పెసలు	57-0-0	65-0-0
మినుములు.	50-0-0	54-0-0
శనగలు	59-0-0	60-0-0
ఉలవలు	45-0-0	—
వెల్లం	49-0-0	52-0-0
మిర్చి	190-0-0	265-0-0
చింతపండు	65-0-0	80-0-0
ఉల్లిగడ్డ	17-0-0	27-0-0
గోధుమలు	78-0-0	85-0-0
ఎఱ్ఱ గోధుమలు	68-0-0	—
కుసుమలు	46-0-0	49-0-0
నువ్వులు	92-0-0	106-0-0
ఇలాతిపలు పె॥	95-0 0	
పత్తిగింజలు	39-0-0	40-0-0
మానె 12సేర్లు	17-6-0	—
కందిపప్పు పె॥	90-0-0	95-0-0
కందిపప్పు చి॥	80-0-0	90-0-0
మినప పప్పు	68-0-0	71-0-0
పెసర పప్పు	74-0-0	92-0-0
శనగపప్పు	70-0-0	72-0-0
సిరశనగపప్పు	70--0-0	85-0-0
లంకపప్పు	72-0-0	78-0-0
ధనియాలు	41-4-0	50-10-0
యిలాతిశాయ	54-0-0	60-0-0
— పెద్దది	68-0-0	—
అలుసందలు	60-0-0	...
యెల్లిగడ్డ	12-0-0	18-8-0
యెర్రనువ్వులు	96-4-0	
నల్లలు	85 0-0	--
ఎఱ్ఱ బొబ్బర్లు	54-0-0	—

దెబ్బడ భూమయ్య

నాటాయణ

వెండి, బంగారం వర్తకులు

సిద్దిఆంబర్ బజారు హైదరాబాద్.

ఫోన్: 6260

తెజాపు బంగారం	111-00
కిసాన్ బిళ్లలు	111-50
వెండి 100తులు 1కి	188-00
వెండి తులం 1కి	1-91
పవురన్	71-00

దక్షిణామూర్తి స్వామి జయంతి

నిజామాబాద్, అక్టోబర్ 23

"దక్షిణామూర్తి సంస్కృతి ప్రచారక పరిషత్తు వారిచే శ్రీ జగద్గురు దక్షిణామూర్తి స్వామి 67 వ జయంతి మహోత్సవములు అక్టోబరు 19వ తేదీన మున్నాలాల్ కళాశాల ఆవరణములో జరుపబడినవి. ఉదయము శ్రీవారికి అభిషేకములు జరుపబడినవి సాయంకాలము శ్రీ కిరోమల్ కవుల అన్నయ్యశాస్త్రిగారు అద్భుత వచోవైభవ సభలో శ్రీ ఎమ్. వి. యోగిగారు పరిషన్ని వేదికను సమర్పించినారు శ్రీ వేమూరి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు భారతీయ సంస్కృతిని గురించి, శ్రీ కిరోమల్ విశ్వనాథ శాస్త్రిగారు శ్రీ దక్షిణామూర్తిస్వామి అవతార తత్త్వమును గురించి ఉపన్యసించినారు.

ఇదే నాదర్శములో శ్రీ మున్నాలాల్ సంస్కృత కళాశాల ప్రధానాచార్యులుగ పని చేసి, ఆలవాలంలోని సింధ సంస్కృత కళాశాలలో పదవీవిరమణ పొందుట నియమింపబడిన శ్రీ సత్యనారాయణ గారికి సన్మానము జరిగినది. శ్రీయుతులు పోలా రామమూర్తిశాస్త్రి, శ్రీ అవధానులు శ్రీ దత్తు, వేదాల తిరువేంగళాచారులు, కావ్యగారలు ప్రసంగించారు. పురప్రముఖులు శ్రీ విశ్వనాథశాస్త్రిగారికి శాలువను బహూకరించి సన్మానించారు.

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రభాకరి

దొంగలున్నారు జాగ్రత!

జగ్గయ్య, గిరిజ, రమణారెడ్డి, జి వరలక్ష్మి

అమర్ టాకీస్ — చిలకలగూడ

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Cima) — పూర్ణారిలీజ్ —

దిగ్విజయమైనటువ సంయుక్త వారం!

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

నటీనటులు:

జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, గిరిజ, హేమలత, ప్రమీల, సూర్యకాంతం, చదలవాడ కుటుంబరావు, సీత

దర్శకత్వం: తిలక్

సంగీతం: పెండ్యాల

సాగర్ హైదరాబాద్

చిత్ర సికిందరాబాద్

రాజరాజేశ్వరి వరంగల్

ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30

- పూర్ణా రిలీజ్ -

(Cima)

విజయవంతమైన 12వ సంయుక్త వారం!

ప్రేక్షక లోకాన్ని పరవశింపజేస్తున్న మేటి చిత్రం

బి. ఆర్. ఛోప్రా వారి

సాధనా

వైజయంతిమాల, సునీల్ దత్, మనమోహన్ కృష్ణ, రాధాకృష్ణ

దర్శకత్వం: బి. ఆర్. ఛోప్రా సంగీతం: ఎన్. దత్తా

దీపక్ మహల్ — హైదరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

- ఎల్ కంబైన్డ్ ఫిలిం కార్పొరేషన్ రిలీజ్ -

(Cima)

జయప్రదమైన 20వ సంయుక్త వారం!

శ్రీ ప్రొడక్షన్స్ వారి

మంచిమనసుకు మంచిరోజులు

ఎన్. టి. రామారావు

రమణమూర్తి

రాజసులోచన

గిరిజ

రీగల్ హైదరాబాద్

రాజేశ్వర్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30 6.00, 8-30

8-వ వారం రామా కొత్తగూడెం

8-వవారం హనుమాన్ రాయచూర్

(Cima) - రాజశ్రీ రిలీజ్ -

పాక్ ఆరోపణల ఖండన

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలి అధ్యక్షునికి ఆర్థర్‌లాల్ లేఖ

యునైటెడ్ నేషన్సు, అక్టోబరు 24

భారత దేశాంతర్భాగమైన కాశ్మీర్ లో తిష్ఠవేయటానికి పాకిస్తాన్‌కు ఎట్టిహక్కూ లేదన్న భారతప్రభుత్వ అభిప్రాయాన్ని ఐక్యరాజ్యసమితిలోని భారతదేశ శాశ్వత ప్రతినిధి ఆర్థర్ లాల్ భద్రతామండలి అధ్యక్షుడు డాక్టర్ కొటోమట్సూడి యీరాకు ఈరోజున పంపిన ఒక లేఖలో పునరుద్ఘాటించాడు.

1958 ఆగస్టు 28 వ తేదీన పాకిస్తాన్ ఐక్యరాజ్యసమితికి వ్రాసుకున్న ఒక లేఖను పురస్కరించుకుని ఆర్థర్ లాల్ యీ జాబు పంపటం జరిగింది.

భారత దేశంతో కాశ్మీర్ ఏకీకరణ చట్టబద్ధమైనదిగా భద్రతా మండలి అంగీకరించలేదని, కాశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాధికారాలకు లోబడి ఉన్న సమస్యగా కూడా భద్రతామండలి అంగీకరించ లేదని పాకిస్తాన్ వాదించటానికి ప్రయత్నించినది.

పాకిస్తాన్ వాదన నిరాధారమైనదని శ్రీ లాల్ తన లేఖలో పేర్కొన్నారు. అంతే గాక, ఐక్యరాజ్యసమితి కమిషన్ గాని, భద్రతా మండలి గాని యింత వరకు యెప్పుడూ కూడా భారత దేశంతో కాశ్మీర్ విలీనీకరణ చట్ట సమ్మతం కాదని గాని, కాశ్మీర్ లో భారతీయ సైన్యాలు ఉండరాదని గాని అనలేదు. భద్రతా మండలి ప్రాథమిక తీర్మానాలు, ఐక్యరాజ్య సమితి కమిషన్ కాశ్మీర్ భద్రతకూ, అచలశాంతి భద్రతల రక్షణకూ తగినంత సైన్యాన్ని భారత దేశం ఉంచాలనే సూచించినాయని కూడా శ్రీ లాల్ విపులీకరించారు.

ఐక్యరాజ్య సమితి శాశ్వత పోలీసు దళం

కనీసం 20వేల మందితో సైనా ఏర్పడాలని సూచన

లండన్, అక్టోబర్ 24

ఐక్యరాజ్య సమితి శాశ్వత అంతర్జాతీయ పోలీసు దళంలో కనీసం 20 వేల మందైనా ఉండాలని సూచించబడినట్లు బిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ నేటి రాత్రి ఇక్కడి ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా రేడియోలో ప్రసంగిస్తూ వెల్లడించారు శాంతి పరిరక్షణకు శాశ్వత పోలీసు దళం ఏర్పాటు చేయబడాలన్న అభిప్రాయానికి తగు సమర్థన లభించినట్లు ఆయన వెల్లడించారు ప్రపంచ సంస్థల సమితిని పటిష్టం చేయటానికి ఇదొక సూచనగా పరిశీలించబడుతున్నదని ఆయన అన్నారు.

మహబూబ్‌నగర్, అక్టోబర్ 25

ఈ జిల్లాలో ప్రారంభించబడిన రాబీ ఉద్యమం ఫలప్రదమౌతున్నది. మామూలు పంటపైన ఉత్పత్తి 50 శాతం హెచ్చుగాఉంటుందనిఆశించబడుతున్నది

సోవియట్ రచయితకు నోబెల్ బహుమతి

రష్యా విమర్శ

మాస్కో, అక్టోబర్ 24

సోవియట్ దేశంలో ప్రచురింపబడకుండా ఆపివేయబడిన గ్రంథాని రచించిన బోరిస్‌పాస్టర్‌నక్‌కు 1958 వ సంవత్సరపు నోబెల్ బహుమతి ప్రసాదించిన స్వీడిష్ అకడమిని రష్యా యీ వాడు తీవ్రంగా విమర్శించింది. ఆ బహుమతి నివ్వటం శాశ్వత రాజకీయ చర్యగా ఒక ప్రముఖ సోవియట్ పత్రిక వర్ణించింది.

అంతర్జాతీయమైన ఒత్తిడికి లొంగిపోయి స్వీడ్సు, సోవియట్ యూనియన్ మీదా, సోవియట్ ప్రభుత్వ మీదా ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభిస్తున్నారని కూడా ఆ పత్రిక ప్రకటించింది

డాక్టర్ జివాగో అనే గ్రంథరచయిత దృష్ట్యా ఆసహ్యకరంగానూ, ద్వేషపూరితమైనది గానూ ఉన్నదనీ సోషలిజం మీద విషాన్ని కక్కుతున్నదనీ, విప్లవకర శక్తులను విచ్ఛిన్నం చేసేదిగానూ, అవకీర్తి పాలుచేసేదిగాను ఉన్నదనీ, అందుకనే 1958 లో సోవియట్ పత్రికలో ప్రచురణకర్తలూ ఆ గ్రంథ ప్రచురణకు అంగీకరించలేదనీ కూడా ఆ పత్రిక వెల్లడి చేసినది.

ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రోత్సహించే కొన్ని వర్గాల్లో పాస్టర్‌నర్ వ్రాసిన యీ నవల, జిలాస్, ఇమి నాగీల రచనల స్థాయిలో ప్రశంసింపబడ్డదని సిలోన్ డైలీన్యూస్ ప్రకటించింది. పాస్టర్‌నర్ యథార్థాన్ని చెప్పటం యేనాడో మరచిపోయినాడనీ పై సోవియట్ సాహిత్య పత్రిక వ్రాసింది.

గోదావరి నదిలో లాంచి ప్రమాదం

25 మంది మరణించినట్లు

తాజావార్త

హైదరాబాదు, అక్టోబరు 25

నిన్న రాజమండ్రి సమీపంగా గోదావరినదిలో సంభవించిన మోటారు లాంచి ప్రమాదం ఫలితంగా 25 మంది మరణించినట్లు తాజావార్తల వల్ల తెలుస్తున్నది.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

రాష్ట్రభాషా ప్రవీణ పరీక్ష ఫలితాలు

మద్రాసు, అక్టోబరు 25

దక్షిణ భారత హిందీ ప్రచారసభ వారు గత ఆగస్టులో నిర్వహించిన రాష్ట్రభాషా ప్రవీణ పరీక్షలో ఈక్రింది వారు ఉత్తీర్ణులైనారు:

ప్రాచీన పద్యం

1229 35 42 87 98 1313
15 16 21 23 24 26 29
44 53 55 1405 07 15 26
28 38 46 53 54 56 to
64 73 1504 09 36 39 41
44 46 55 62 83 86 88
89 97 98 1617 18 30 37
70 71 73 76 88 98 1704
12 17 27 37 56 57 60
1805 09 25 26 32 to 35
39 41 52 72 80 83 87
1900 to 06 19 37 40 45
48 79 82 89 93 95 2003 04
06 09 14 22 24 63 64 66
to 68 74 to 76 84 92
2105 06 08 17 24 27 29
33 40 to 45 47 52 53
58 2160 63 to 67 69 to
72 76 to 86 89 to 91
97 2202 18 to 22 24 27
28 30 34 35 37 38 40
to 42 44 52 66 68 73
93 2312 16 19 22 30 32
35 38 to 43 45 to 48
50 53 56 58 59 2425 26
28 29 37 to 39 41 to
44 46 55 57 60 62 63
& 70 to 72

ఆధునిక పద్యం

1230 37 to 40 44 52
58 67 69 71 to 76 90
1300 01 14 17 45 46 to
72 77 78 80 to 85 88 to
90 92 to 1404 06 12 16
20 to 24 28 29 37 53 54
56 to 63 86 88 1507 08
10 to 13 15 16 18 20 22
to 24 29 38 41 54 61
85 93 94 1612 13 17 25
33 44 48 to 50 52 to 58
60 62 to 66 69 74 77 80
82 88 to 90 92 1707 10
11 23 25 27 34 81 85
97 1801 03 08 11 12 17
39 47 48 60 80 93 95
1908 11 18 22 48 51 54
55 59 63 67 69 70 74
80 91 99 2021 25 26 28
29 31 to 38 40 42 43
45 to 48 51 to 53 55
57 to 59 61 62 68 80
98 99 2118 25 35 39 48
51 52 54 to 56 58 75
91 2215 21 34 35 37 38
40 47 48 59 72 76 81
82 93 2306 07 10 13 18
24 to 30 35 50 62 63 66
78 to 82 84 to 86 88 89
91 to 93 95 96 98 2400
to 02 04 to 11 19 24
33 to 35 47 48 50 52
54 58 & 67

హిందూస్తానీ సాహిత్యం

1223 24 27 36 to 40 65
1362 74 1408 09 30 33
34 43 70 73 74 84 86
91 1504 33 53 64 71
1604 05 21 33 47 55 69
78 83 1705 07 to 09 15
18 to 20 26 27 37 47 55
59 85 1823 30 44 49 to
51 55 64 to 66 91 1907
to 09 34 46 47 56 61 64
to 66 79 85 86 94 95
99 2001 64 69 to 71 78
83 85 87 to 90 2100 to 02
05 30 35 37 38 40 46
78 86 93 95 98 2214 16
29 44 51 54 69 70 80
93 95 97 2320 30 38 42
48 57 64 66 83 2421
to 24 26 28 29 34 40
43 46 and 65.

ప్రాదేశిక భాష

1223 53 58 59 62 68
to 71 75 76 83 84 95 97
1301 02 06 16 19 21 23
40 42 to 46 61 71 72 77
to 90 92 to 1404 12 18
28 29 37 40 48 51 52
61 65 to 67 75 77 79 81
83 86 98 1503 04 07 08
10 to 20 22 to 29 31 40
41 46 48 56 57 59 75
77 78 82 83 88 89 92
93 99 1601 to 03 10 15
16 24 27 30 34 45 75
81 93 1700 04 08 12 17
25 26 28 35 37 41 53
70 75 76 80 85 88 to 90
92 1806 10 12 13 17 to
19 21 22 24 to 26 32 to
35 37 39 45 58 61 66
71 85 86 90 98 to 1901
04 to 06 17 20 31 36
38 to 40 44 45 54 61 70
72 73 77 79 84 86 87
89 91 96 2005 06 09 12
15 16 20.
2024 to 27 29 to 40 43
44 47 50 53 54 58 to
65 75 76 84 88 91 92
2103 16 22 28 44 50 59
to 64 66 to 69 71 to 74
79 81 82 84 85 88
99 2208 10 16 to 19 39
42 48 58 61 75 76 82
86 91 92 2304 05 11 13
to 15 19 22 24 33 34
39 41 47 54 56 58 59
74 76 to 81 84 85 89 92
to 2402 04 06 to 08 15
19 30 32 36 to 39 41
to 44 46 48 to 52 69
72 to 74 and 76.

Printed and Published by
Srimati Sita Yudhvir at
'Vir Mila, Press"
Mukarramjahi Road
Hyderabad,
Editor, K. S Subrahmanyam

ఎ. ఐ. సి. సి. చర్చ

(వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ ఆహార సమస్యలో రైతు స్వయం సమృద్ధిని సాధించాలనే ఆర్థికాభివృద్ధి సాధించటానికి చేస్తున్న కృషి విజయవంతం కావాలదని అన్నారు. భారత దేశం వంటి వ్యవసాయ దేశంలో ఎరువులకి సరుకు ఉత్పత్తి చాలా తక్కువగా ఉండటం దిగ్భ్రమపడవలసిన విషయమని ఆయన అన్నారు. దీని కారణం వ్యవసాయ దారులు కష్టపడని చేయక పోవటంకాదు, అధిక ఉత్పత్తి విధానాలవల్ల వారు లాభాన్ని పొందటం లేదు. అందుచేత ఈ ఉత్తమ విధానాలను సామాన్య వ్యవసాయదారుని అందుబాటులోకి తీసుకొని రావటం అవసరం. ప్రతిమండలంలోను, ప్రతి నియోజక వర్గంలోను ఉన్న కాంగ్రెస్ వాదులు సూత్ర పద్ధతులను ప్రచారం చేయాలని ఆయన సలహా ఇచ్చారు

భారత దేశం ప్రతి సంవత్సరము అనేక కోట్ల రూపాయల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నది. గత పది సంవత్సరాలలో సుమారు 1200 కోట్ల రూపాయలు విలువ చేసే ఆహార ధాన్యం దిగుమతి చేయబడింది. ఈ సంవత్సరం 40 లక్షల టన్నులు అంటే 140 కోట్ల రూపాయలు విలువ చేసే ధాన్యం దిగుమతి చేసుకొన బడుతున్నది అని ఆయన వెల్లడించారు.

ఇది చాలా హాస్యాస్పదమైన విషయం. స్వాతంత్ర్యోద్యమం రోజులలో గాంధీజీ స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రజలు విదేశవస్తువులను త్యజించారు, కాని ఈనాడు స్వతంత్రులైన భారత ప్రజలు, ఆర్థికంగా తమ దేశాన్ని అభివృద్ధి పరచుకోవాలనికలలు కంటున్న భారత ప్రజలు విదేశ ఆహార ధాన్యాలపై ఆధారపడి ఉంటున్నారు అని శ్రీ కైరాన్ అన్నారు,

కర్షకులు ఉత్పత్తి పెంచటానికి తమ ప్రతిపత్తిని కేంద్రీకరించాలని శ్రీ కైరాన్ విజ్ఞప్తి చేశారు. తృతీయ ప్రణాళికాంతం నాటికి నేటి ఉత్పత్తి రెండింతలు చేయటం లక్ష్యంగా పెట్టుకోవాలి, విద్యావంతులైన వ్యక్తులు పట్టణాలకు వెళ్ళి ఉద్యోగాలను వెతకటానికి బదులు వ్యవసాయ వృత్తి నవలంబిస్తే ఈ కృషి చాలా వరకు ఫలిస్తుంది. వ్యవసాయ దారులకు కూడా ఆధునిక ఉత్పత్తి విధానాలను, పరికరాలను, ఎరువులను ఉపయోగించటం నేర్పాలి అని ఆయన అన్నారు,

తమ ప్రసంగాన్ని ముగించే ముందు శ్రీ కైరాన్ కాంగ్రెస్ సభ్యులందరూ పల్లెలకు వెళ్ళి ఆహార ఉత్పత్తిని అభివృద్ధి పరచటానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కృతనిశ్చయంతో పని చేసినట్లయితే ఈ ప్రయత్నంలో వారికి తప్పక విజయం చేకూరగలదని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి సూచనలు

తీర్మానాన్ని సమర్థిస్తూ శ్రీ సంజీవ రెడ్డిగారు భారత దేశం లాటి వ్యవసాయ దేశం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నదంటే నమ్మశక్యం కాని విషయమని అన్నారు, మూడు నాలుగేళ్ళలో ఉత్పత్తిని ద్విగుణీకృతంచేయాలన్న లక్ష్యం అంత కఠినమైనది కాదని ఆయన అభిప్రాయపడినారు. అసలు ఈ సమస్యకు ఇవ్వవలసినంత ప్రాముఖ్యత ఇవ్వబడలేదని అన్నారు.

ఎకరానికి సగటు ఉత్పత్తి ఈనాడు మన దేశంలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో అత్యధికంగా ఉన్నదని అయిన అన్నారు రెండు రాష్ట్రాలు ఇలా చేయగలుగుతున్నప్పుడు ఇతర రాష్ట్రాలు కూడా చేయలేపోవడానికి కారణమేమి లేదు, ఈ సమస్యపై వివిధ రాష్ట్రాల మధ్య నిర్మాణాత్మకమైన పోటీ ఉండాలని, ఆహారోత్పత్తికి అన్ని రాష్ట్రాలు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని ఆయన సలహా ఇచ్చారు.

భారతదేశంలో ఈ నాడు భూదాహం విపరీతంగా ఉన్నదని శ్రీ రెడ్డి అన్నారు, కాని ఉత్పత్తిని హెచ్చించటానికి సంబంధించిన సమస్య ఫలసాయాన్ని హెచ్చించాలన్నదే కాని, పంటభూమి విస్తీర్ణాన్ని పెంచాలన్నది మాత్రం కాదని ఆయన అన్నారు.

ఈ సమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ఇంకా ఎక్కువగా పండించటానికి, ఇతర రాష్ట్రాలకు, కేరళకు కూడా ధాన్య సరఫరా చేయటానికి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు (కరతాళ ధ్వనులు).

వ్యవసాయోత్పత్తులు వెనకబడటానికి ఒక కారణం వ్యవసాయ దారున్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయటమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఆయనకు పరికరాలు కావాలి వాటి సరఫరా చాలా అరుగా ఉన్నది సరఫరయిన దరలకు అయినకు పరికరాలు కొనటానికి ఏర్పాటు లేయాలి.

ఈ రోజున వ్యవసాయదారుకి తన ఉత్పత్తులకు తగిన ధరలభించటం లేదని, అదే సమయంలో విపరీతంగా ఎక్కువ ధరలు చెల్లించటం కూడా జరుగుతున్నదని ఆంధ్ర ముఖ్యమంత్రి అన్నారు. రైతు ధరలకు మధ్య నున్న ఈ "వ్యత్యాసాన్ని" తగ్గించాలి. వ్యవసాయ దారుకి కొంచెం హెచ్చుధర లభించాలి. ఈ యోగ్య ధరకి కొంత పౌరుగా ధాన్యం లభించాలి. క్రిస్తుకం ధరలు ఆకాశాన్నంటు తున్నాయంటే దానికి సంఘ విద్రోహ శక్తులే కారణమని ఆయన అన్నారు అంటే అందరూ అలాటి వారేనని ఆయన అభిప్రాయంకాదట. అలాటి వారు చాలా తక్కువ మంది ఉన్నారని అన్నారు అయితే అలాటి వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారి సవరణ

మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ఆహార సమస్య యొక్క వివిధ అంశాలను, భూసంస్కరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించి వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశానికి నివేదిక సమర్పించటానికిగాను 15 మంది సభ్యులతో ఒక కమిటీని వేయాలని కోరుతూ తీర్మానానికి ఒక సవరణ ప్రవేశ పెట్టారు. కమిటీ సభ్యులను నియమించటానికి ఈ సవరణ అధ్యక్షునికి అధికారమిస్తున్నది.

ఆహారోత్పత్తిని హెచ్చించటమనేది మాత్ర పరిపాలనా పద్ధతులను వ్యవసాయ దారులచేత అవలంబింప జేయటంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతవరకు విజయాన్ని సాధించాయన్న విషయంపై ఆధారపడి ఉంటుంది. అందుచేత ఈ సమస్యపై కాంగ్రెస్ వాదుల మధ్యనే కాక ఇతర పార్టీలతోతో కూడా ఒప్పందం కుదుర్చుకొనటం అవసరమని ఆయన అన్నారు

ఈ ఉద్దేశ్యంతోనే తాని సవరణ ప్రవేశ పెట్టినట్లు ఆయన తెలిపారు తాము సూచించిన నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికపై ఎ ఐ సి. సి. వార్షిక సమావేశం చర్చ జరపాలని ఆయన అన్నారు.

భూసంస్కరణల విషయంలో కాంగ్రెస్ వారులు మొండి సిద్ధాంతాలను పట్టుకొని ప్రాకులాడరాదని ఆయన అన్నారు. ప్రస్తుత కమతాలను విచ్ఛిన్నం చేయటం అవసరమా అనేది ఆలోచించాలన్నారు

కమతాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయించటాన్ని తాము వ్యతిరేకించటం లేదని, కాని అలా చేసినంత మాత్రాన ఉత్పత్తి పెరగు తుందనే నమ్మకం లేదని మాత్రం అభిప్రాయ పడుతున్నామని ఆయన అన్నారు.

కాంగ్రెస్ వారంతా కృతనిశ్చయులై కృషిచేస్తేతప్ప ఈ తీర్మానం కూడా మొక్కుబడి తీర్మానంగా మారే ప్రమాదం కలదని ఆయన హెచ్చరిక చేశారు.

గరిష్ఠ పరిమితికి శ్రీ త్యాగి వ్యతిరేకత

కమతాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయించటాన్ని మాజీ రక్షణ వ్యవహారాల మంత్రి శ్రీ మహావీర్ త్యాగి తీవ్రంగా వ్యతిరేకించారు. మూడు తీర్మానాలకు సవరణ ప్రవేశపెడుతూ ఆయన "కృషియ ప్రణాళికలు నాటికి ఉత్పత్తిని ద్విగుణీకృతం చేయాలన్న" విధానాన్ని తొలగించాలని ఆయన కోరారు. ఇలా "కృషి జరగాలు" చేయటం వల్ల కాంగ్రెస్ ఆశ్చర్యపడ్డారని ఆయన అన్నారు శ్రీ అల్లూరాయ్ శాస్త్రి (యు. పి.) తమ సమస్యా పరిష్కారానికి ఇతర పార్టీల, జాల సహాయాన్ని స్వీకరించాలన్న పదాన్ని తొలగించాలని ఒక సవరణ ప్రవేశ పెట్టారు. ఆ పదాలకు బదులు ఈ సమస్యను ఏ పార్టీ తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకోరాదన్న పదాలను చేర్చాలని కోరారు. ఇతర పార్టీల సహకారం పట్టుకొనటం అనవసరమని ఆయన అన్నారు శ్రీ అబ్దుల్ గనీఖాన్ (పంజాబ్) శ్రీ శ్యామచరణ్ శుక్లా (మధ్య ప్రదేశ్) కూడా సవరణలు ప్రవేశ పెట్టారు.

శ్రీ వి. బి. రాజుగారి సలహా

ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు ఆహార ధాన్యాల వ్యాపారం ప్రభుత్వ పరంగా జరగటానికి చర్యలుతీసుకోవాలనినిఫారసు చేస్తూ ఒక సవరణ ప్రవేశపెట్టారు. ఆహార సమస్య క్లిష్టంగా పరిణమించటానికి పంపిణీ సరిగా లేక పోవటమే కారణమని ఆయన అన్నారు అందుచేత నిరు విద్యుచ్ఛక్తి లాటి అత్యవసర వస్తువుల వలెనే ఆహార ధాన్యాల సరఫరా బాధ్యతలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలని ఆయన సలహా ఇచ్చారు.

ఈ సమస్య కమిటి పరిశీలనకు పంపబడుతున్నది. గనక దీనిపై ఇప్పుడు చర్చ జరపటానికి బదులు వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చ జరపటం మంచిదని శ్రీ ఢేబర్ సూచించారు.

చర్చకు సమాధానంగా శ్రీ కైరాన్ వివరణం చేయలేదు. శ్రీ సుబ్రహ్మణ్యంగారి సవరణను తాము అంగీకరిస్తున్నామని తెలిపి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులవారిని కోరారు

తర్వాత రెండు సవరణలు ఉపసంహరించుకోబడినవి. తక్కినవి వీగిపోయినవి ఆ తర్వాత తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

వ్యవసాయోత్పత్తి తీర్మానం

ఆ తర్వాత కాంగ్రెస్ సంస్థ వ్యవహారాలకు సంబంధించిన తీర్మానాన్ని దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్ ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంలోని అంశాలపై అభిప్రాయ భేదాలు ఉండటానికి కారణమే లేదని ఆయన అన్నారు అయితే ఈ తీర్మానాన్ని వేడిక్కడ పరిశీలించేటప్పుడు ముఖ్యంగా గమనించవలసినది కాంగ్రెస్ వారు తగు ఉత్సాహంతో పనిచేస్తుంటారా అనేదని. కాని కాంగ్రెస్ కార్యకర్తలలో కొంత నిరాశ, నిస్పృహలు ఉన్నమైనవని చెప్పటానికి విచారిస్తున్నానని శ్రీ పంత్ అన్నారు పతనావస్థలోఉన్న ఒక దేశానికి ప్రపంచ దేశాల మధ్య గౌరవస్థానాన్ని సంపాదించి పెట్టినది కాంగ్రెసే దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించటంలో అపూర్వమైన కర్తవ్యాలను అవలంబించి కాంగ్రెసే ఈ దేశానికి ఎనలేని ఖ్యాతిని తెచ్చినది. ఇక ఇప్పుడు దేశంలో ప్రజలందరు గౌరవంగాను, సంతోషంగాను ఉండటానికి వీలైన సమాజ వ్యవస్థను నెలకొల్పటానికి ప్రయత్నిస్తున్నదికూడా కాంగ్రెసే. ఇలాటి గొప్ప సంస్థ యొక్క కార్యకర్తలు ఆత్మ విశ్వాసాన్ని కోల్పోవటం ఎందుకని ఆయన అన్నారు.

తామొక సూత్ర సామాజిక వ్యవస్థను నిర్మిస్తున్నామని కాంగ్రెస్ వారికి బాగా తెలియనట్లయిన, భవిష్యత్తులో వారు విశ్వాసాన్ని కోల్పోయినట్లయిన దేశం అభివృద్ధి తలకిందు లవుతుంది అందుకోసం మానవజాతి నిజమైన సేవకులుగా వారు ఉత్సాహంతో పనిచేయాలి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఆత్మత్యాగంతో పనిచేస్తుందనే విషయం వారు జ్ఞాపకముంచుకోవాలి, ఏదేశం పతనమైతే అనేక కష్ట నష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్నారో ఆ దేశంలో నిరాశా వాదానికి స్థానం లేదు దేశపునర్నిర్మాణంలో ఎప్పుడూ ముందు ముందు ఉంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవటంతో అందరికంటే వెనక ఉండాలి అని ఆయన అన్నారు

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ గోవిందదాస్ మండల కాంగ్రెస్ కమిటీల నిర్మాణంతో పెద్ద అవసరం తీరిపోయిందని అన్నారు. కాంగ్రెస్ వారు ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహిత సంబంధాలు పెట్టుకోవాలని గాంధీజీ అంటుండే వారని. మండల కమిటీలు ఆ లక్ష్యాన్ని నెరవేర్చగలవని ఆయన అన్నారు

అల్లూరాయ్ శాస్త్రి సవరణ

ముఖ్యాంశాలపై సవ్యాలు లోపేతాం కాంగ్రెస్ వాదులపై త్వరితగతిగా పట్టి చర్యలు తీసుకోవాలని వర్కింగ్ కమిటీని కోరుతూ శ్రీ అల్లూరాయ్ శాస్త్రి (యు పి) ఒక సవరణ ప్రవేశ పెట్టారు ఈ సందర్భంలో గత చరిత్రను పునరావలోకనం చేస్తూ శ్రీ శాస్త్రి కాంగ్రెస్‌లో విభేదాలు ఉండటం ఈ నాడు కొత్త కాదని, పూర్వం కూడా ఉండేవని అన్నారు, అయితే స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న విభేదాలు సిద్ధాంత సంబంధమైనవి వాటి కల్లి సంస్థకు బలంచేకూరేది: కాని నేడు కాంగ్రెస్ సంస్థలో విభేదాలు ఉన్నాయంటే అవి పదవులు దొరకనందుకు ఏర్పడినవే. అందుచేత వీటివల్ల సంస్థ బలహీనమవుతున్నది అని ఆయన అన్నారు.

ఈ తీర్మానంపై చేసు కూడా చర్చ జరుగుతుంది.

నెహ్రూ ఉద్ఘాటన

(వ పేజీ తరువాయి)

"ప్రతి చర్చలు" అవసరమని అన్నట్టు తెలుస్తున్నది ఆ పత్రికలను ప్రధాని తీవ్రంగా విమర్శించారు.

ఆయన ఇలా అన్నారు:

"కేవలం ఇరువురు మధ్య ఆలాటి సంభాషణను గురించి ఎక్కడా విని లేదు: నేను చెప్పాలనే కొందరు ఇలా అనుకుంటున్నారని తెలిసినప్పుడు వారు తీవ్ర ఆశ్చర్యం కల్గింది. ఒక వేళ వారు నిజంగా అలా అనుకుంటున్నట్లయితే, వారి పట్ల పూర్ణ గౌరవంతో నేను వారికి విన్నవించుకున్నది సలహాసమితులేవారు కాంగ్రెస్‌లో ఎడకూడదు. ఎందుకంటే కాంగ్రెస్ విశ్వమించలోదు పరిశీలన ఎవరికీ విశ్వమించనియదు కూడా"

కాంపాక్, అక్టోబర్ 25

థాయ్‌లాండ్ ఆగ్నేయ రాష్ట్రాలలో వియత్నాం కమ్యూనిస్టులని ఆరోపించబడిన 70 మంది అరెస్టు చేయబడ్డారు

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకపు ప్రకటన

1890 భారతీయ రైల్వేల చట్టం 9వ సెక్షన్ క్రింద భారీ మొత్తాలలో అదనంగాను పుస్తకాలలో ఎంటరు చేయకుండాను ఉన్న గాజు సామాను ఇనుప సామాన్లు పాత్రలు బిల్లర సామాను మొదలైనవి బహిరంగ వేలంలో సికిందరాబాద్‌లోని గూడ్స్ షెడ్‌వద్ద 1958 నవంబరు 8వ తేదీన పగలు 10 గంటలకు అమ్మబడును.

డబ్బు చెల్లించవలసిన షరతులు:- అక్కడికక్కడే కొన్నవారు తమ సరుకు మొత్తాన్ని చెల్లించాలి అధిక విలువల నోట్లు తీసుకొనబడవు.

వేలం చేయదలచిన వస్తువుల వర్ణన సాధ్యత పరిశీలనకు విషయంలో రైల్వే అధికారులకు ఎట్టి బాధ్యత లేదు. పైగా వేలం చేయడానికి నిర్ణయించిన వాటిని వేలం చేయకుండా నిలిపివేసే అధికారం వారికి ఉన్నది.

వేలం చేయబడే వస్తువుల వివరాలను తెలిపే పత్రాలు దిగువ పోట్లదొరకును వీటిని వేలం జరిగే తేదీకి ఒక వారంలోగా పొందవచ్చును

(1) క్లర్క్-ఇన్-చార్జ్, అన్ కనెక్టెడ్ గూడ్స్ అండ్ పార్సెల్స్ ఆఫీస్ సికిందరాబాద్. (2) హెడ్ పార్సెల్ క్లార్క్, సికిందరాబాద్. (3) ది గూడ్స్ ఇన్‌స్పెక్టర్, సికిందరాబాద్. (4) ది చీఫ్ గూడ్స్ క్లార్క్, హైదరాబాద్. (5) క్లర్క్-ఇన్-చార్జ్, హైదరాబాద్ సిటీ బుకింగ్ ఆఫీస్, మదీనా బిల్డింగ్స్, హైదరాబాద్. (6) స్టేషన్ మాస్టర్, హైదరాబాద్; కాచిగూడా, బొల్లారం.

ఇదమధ్యంధించిన పూర్తి వివరాలను సికిందరాబాద్ మెట్టుగూడాలోని సెంట్రల్ రైల్వే క్లెయిమ్స్ సూపరింటెండెంట్ వారి నుంచి తెలుసుకొనవచ్చును.

వస్తువులను 1958 నవంబరు 8వ పగలు 11 గంటల నుంచి 5 గంటల వరకు తనిఖీ చేసుకొనవచ్చును.

సికిందరాబాద్,
తే॥ 22-10-1958.

(సం) ఎస్. మెహదీ అలి,
క్లెయిమ్స్ సూపరింటెండెంట్.

చిరకాలము అందము చెడకుండా ఉండే రమ్యమైన దుస్తులు
వీనస్ డ్రెస్సెస్
బిల్కీ రెడీ మేడ్ దుస్తులు
తయారు చేయువారు
Prop. T. చలపతిరావు & బ్రదర్స్
పాత్రికోట్ విజయవాడ. 3407 శాస్త్రిపురం సికింద్రాబాద్.
గమనిక:-ఆర్డర్లపై టైలరింగ్ చేయబడును.

దిగ్విజయమైన 4వ సంయుక్త వారం!
ప్రజలు తండోప తండాలుగా వస్తున్నారు
ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్ లక్ష్మి వరంగల్
ఆర్. ఆర్. పిక్చర్సువారి
కార్తవీరార్జునికథ
డైరెక్షన్....రామన్న
ఎన్. టి. రామారావు సావిత్రి, గిరిజ రమణారెడ్డి జానకి సరస్వతి
ముక్కామల కన్నాంబ, ఇ వి సరోజ
ముఖ్య గమనిక: రద్దీ ఎక్కువగా ఉన్నందువలన నవంబరు 2 వరకు ప్రతిరోజు 2-30 గంటలకు మ్యాటినీ గలదు
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
(Trupix) - కర్ణాటక రిలీజ్ -

శుక్రవారం అక్టోబర్ 31న బ్రహ్మాండమైన విడుదల!
తల్లిదండ్రులు దెబ్బలాడుకుంటే పసిపిల్లలకు మనశాంతి ఉండదు
అనుపమ చిత్ర వారి
తలాఖ్
(విడాకులు)
తారాగణం: రాజేంద్రకుమార్, కామినీ, కదరి, రాధాకృష్ణ, అశ్విని
రచన ముఖ్ రాంశర్మ
దర్శకత్వం మహేశ్ కౌల్
సంగీతం సి. రామచంద్ర
పాటలు ప్రదీప్
ప్యాలెస్ హైదరాబాద్ కమల్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్
(Trupix) - ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్ -